విశాలాంధ్ర కృష్ణా జిల్లా

పట్టణ సుందరీకరణకు చర్యలు : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : కూటమి ప్రభుత్వంలో గుడివాడలో మార్పు కనిపించేలా అభివృద్ధి పనులతో పాటు, పట్టణ సుందరీకరణ పనులు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం పట్టణ సుందరీకరణ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా అనేక ప్రాంతాల్లో బ్యూటీఫికేషన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. నెహ్రూచౌక్, రాజబాపయ్యచౌక్‌తో పాటు, ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అశుభ్ర వాతావరణంతో ఉండే ఏజికే పాఠశాల వద్ద ఐలవ్ గుడివాడ నేమ్ బోర్డు, గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిథిలావస్థకు చేరుకున్న పోస్ట్ ఆఫీస్ రోడ్డులోని ప్రధాన డ్రైన్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ డ్రైన్ మరమ్మతులతో భారీ వర్షాలు కురిసిన అవుట్ ఫ్లోకు ఇబ్బంది ఉండదన్నారు. పట్టణ సుందరీకరణకు జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరు తమ సహకారం అందిస్తూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, ఎం.ఈ ప్రసాద్, పలువురు మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

భవిత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఎంపీ ఎలమెంటరి(ఆర్) పాఠశాలలో కొనసాగుతున్న భవిత పాఠశాలలో బుధ వారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడు కలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు నిర్వహించిన పలుక్రీడాపోటీలలో విజేతల తో పాటు పోటీలలోపాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఎంఈఓ-1 ఏ భాను ప్రకాష్, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి, పీఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నిమ్మగడ్డ ఉమాశ్రీ, ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల (రెగ్యులర్) ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగలక్ష్మి, ఐ.ఈ.ఆర్.టీ.లు కే వాణిశ్రీ,పి. నాగసాయి శ్రీ, సీ.ఆర్.పి.లు సిహెచ్ శ్రీమన్నారాయణ, తాతా సమర్పణ రావు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ.ఈ.ఆర్.టి.లు వాణిశ్రీ, సాయి శ్రీ లను అతిథులు శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు.

శ్రీ ఖడ్గాంజనేయ స్వామి దేవాలయంలోహనుమద్ వ్రతం

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలోని ఖడ్గాంజనేయ స్వామి ఉపాలయంలో బుధవారం హనుమద్ వ్రతం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాలయ అర్చకులు శ్రీఆంజనేయస్వామికిస్నపన, పంచామృత, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, అలంకారం, వల్లి దళాలతో సహస్ర నామార్చన, ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు దీవి వంశీ మోహన్ పర్యవేక్షణలో నిర్వహించారు.

గన్నవరంలో అరాచకానికి కాలం చెల్లింది : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో కొన్నేళ్లుగా వేళ్ళూనుకున్న అరాచకాలకు, ప్రైవేటు పంచాయతీలకు చరమగీతం పాడిన గన్నవరం ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ప్రజల ఆకాంక్షల మేరకు గన్నవరాన్ని అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో బుధవారం ఉదయం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. రూ. 78 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో 1.28 లక్షల లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, రూ. 6 లక్షలు గ్రామపంచాయతీ నిధులు, రూ. 6లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన క్రికెట్ బాక్స్ నిర్మాణానికి, రూ. 20.60 లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన ఐదు సిమెంట్ రోడ్లకు వెంకట్రావ్ భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య, మాజీ ఎంపీపీ తోడేటి రూబెన్, ఎంపీటీసీ జోగా శివకుమారి, నాయకులు కోనేరు సందీప్, మండల రాజేష్, నాయక్, శ్రీనివాస్, వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పాలెంలో 'రైతన్నా మీకోసం'

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం మంత్రిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని మొవ్వ మండలవ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. మండల వ్యవసాయాధికారి బి సురేష్ బాబు నాయక్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలని రాష్ట్ర ప్రభుత్వం పంచ సూత్రాలతో కొనసాగిస్తోందని వివరించారు.సబ్సిడీపై మేలైన విత్తనాలు, ఎరువుల పంపిణీ, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ప్రభుత్వ పంచసూత్రాల లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ ఏవో పి సురేష్ బాబు నాయక్ జిల్లాశిక్షణ కేంద్రం డి.డి.ఏ. కే జ్యోతి రమణి, ఏ.డి.ఏ. కే శ్రీనివాసరావు, ఏవో బి పద్మజ, మొవ్వ సబ్ డివిజన్ వ్యవసాయసహాయ సంచాలకులు ఎస్ శ్యామల, పాల్గొన్నారు.

చల్లా రాజు మృతి బాధాకరం : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : టిడిపి అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న రాజు ఆకస్మిక మరణం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు విచారం వ్యక్తం చేశారు. గన్నవరం మండలం చిన్నావుటపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చల్లా రాజు (45) మంగళవారం రాత్రి చిన్నవుటపల్లి పిన్నమనేని వైద్యశాల వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రగాయాల పాలై దుర్మరణం చెందారు. రాజు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ బుధవారం ఉదయం చిన్నఆవుటపల్లి చేరుకొని రాజు మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజు గౌరవార్థం భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి నాయకులు మేడేపల్లి రమ బోడపాటి రవి, అన్నే హరికృష్ణ, బండి భాస్కర్, సూరిబోయిన రాంబాబు, సర్నాల బాలాజీ, కాటూరి విజయభాస్కర్, గండేపూడి నితీష్ మాతంగి వెంకటేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్,యనమదల సతీష్, తదితరులు రాజు మృతదేహానికి నివాళులర్పించారు.

ఆటల పోటీలు విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : అంత ర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్క రించుకుని మండలంలోని వానపాముల దివ్యాంగుల పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులకు రెండు రోజులుగా ఆటల పోటీలు నిర్వహించిన అనంతరం స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఎంపీడీవో విమా దేవి, ఎంఈఓ 1 శ్రీనివాసరావు ఎంఈఓ 2 సురేష్ ల చేతుల మీదుగా బహుమతులను బుధవారం పంపిణీ చేసినట్లు ఐ ఈ ఆర్ పి హరిబాబు, కిషోర్ బాబులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులను ఆదరిస్తున్న తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, దివ్యాంగులైన చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంతోనే బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర -పమిడిముక్కల: దివ్యాంగులైన పిల్లలకు భవిత కేంద్రం ద్వారానే విద్య నేర్పితే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ 2 శ్రీనివాస్ అన్నారు. బుధవారం కపిలేశ్వరంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలియని విషయాలను దివ్యాంగులకు అర్థమయ్యేలా చెప్పే బాధ్యత ప్రత్యేక ఉపాధ్యాయులందని తెలిపారు. ప్రభుత్వం వారికి అనేక సదుపాయాలు ఏర్పాటు చేసిందని వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసాని కొండలరావు ఫిజియోథెరపీ డాక్టర్ కె శ్యామ్ ప్రసాద్ ప్రత్యేక ఉపాధ్యాయులు బి రజిని కమారి కే అంజనీ దేవి సి ఆర్ పి లు పి రవితేజ రాజేష్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా 'స్వామిత్వ సర్వే'

కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర-గన్నవరం : జిల్లాలో స్వామిత్వ సర్వేను పగడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్‌తో కలిసి గన్నవరం మండలంలోని తహసీల్దారు కార్యాలయం నుండి సర్వేయర్లు, ఆర్ఎస్ డిప్యూటీ తహసిల్దారులతో స్వామిత్వ సర్వే పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న స్వామిత్వ సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా చేపట్టాలన్నారు. నిబంధనల ప్రకారం, గ్రామంలో ఉన్న ప్రతి ఇంటితోపాటు ఖాళీ స్థలాలకు కూడా పర్సన్ ప్రాపర్టీ నంబర్ (పిపిఎన్) కేటాయించాల్సిందేనని సూచించరు. అదేవిధంగా, కాలనీలలో లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ల స్థలాల గృహాల్లో అసలు లబ్ధిదారునికి బదులుగా వేరేవారు ఉంటున్నప్పటికీ రికార్డులో ఎవరి పేరు నమోదు చేయకుండా ప్రత్యేకంగా గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ భూములు వంటి అభ్యంతర స్థలాల్లో ఉంటున్న వారి పేరున నమోదు చేయకుండా నిబంధనలు పాటించాలని కలెక్టర్ సర్వేయర్లకు సూచించారు. కలెక్టర్ తో పాటు మండల తహసిల్దారు కేవీ శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత, సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

వరి సాగు చేసే రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర, కూచిపూడి : దిత్వా తుఫానుమూలంగా కురుస్తున్న వర్షపు జల్లులకు రైతులు నష్టపోకుండా యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ మొవ్వ తహసిల్దార్ కే మస్తాన్‌ను కోరుతూ గురువారం సాయంత్రం వినతిపత్రం ఇచ్చారు. అధికారులు నియోజకవర్గంలో రహదారుల పరిస్థితి రైతులు పడే కష్టాలు,బాధలు కనిపిస్తాయని వివరిస్తూ యుద్ధప్రాధిపతి కదా ముందస్తు చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. అనిల్ కుమార్, వైసీపీ మండలఅధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, నాయకులు మంద శ్రీనివాసరెడ్డి, రాజులపాటి మురళి, సమ్మెటఆంజనేయులు, తాతినేని లక్ష్మీకాంత్, కాటూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో బాపూజీకి సన్మానం

విశాలాంధ్ర-కంకిపాడు : పదోన్నతి పై డిప్యూటీ ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన దివి బాపూజీకి బలహీన వర్గాల ఐక్యవేదిక కృష్ణా జిల్లా అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీ డివో కార్యాలయంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు గుదే జయ ప్రకాష్ ఎమ్మార్పీఎస్ నాయకులు చుండూరు మోహన్ రావు ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు తాడితోటి నరసింహారావు మాచర్ల రవి ఉప్పులేటి కోటేశ్వరరావు పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర-పెడన : పెడన మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక 12వ వార్డు బంగ్లా పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకలు మండల విద్యాశాఖ అధికారి-1 ఎం సలోమి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ -2 వైవి హరి నాథ్ రెడ్డి, విశ్రాంత ఇంటర్మీడియట్ అధికారి మట్టా. రాధాకృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయురాలు జి.భాగ్యలక్ష్మి, సహిత విద్యా రిసోర్స్ పర్సన్లు ఎన్ రమ్య, అబ్దుల్ హమీద్‌లు ఉపాధ్యాయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, భవిత కేంద్ర సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: లయన్స్ క్లబ్ ఆఫ్ కపిలేశ్వరపురం, ఎన్ఆర్ఐ దాత సహకారంతో వృద్ధులకు దుప్పట్లు అన్నదానం చేసినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కపిలేశ్వ రపురం అధ్యక్షుడు తాతినేని సాయిదత్ తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ సేవా యజ్ఞం, ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు యెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా గీతా మంది రంలో వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ తుమ్మల గంగాధర్‌రావు చిగురుపాటి శ్రీకృష్ణ బ్రహ్మానందరావు చిగురుపాటి జగదీష్ టి లక్ష్మి నారాయణ మైనేని నరేంద్ర పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి : కలెక్టర్

విశాలాంధ్ర,ఉయ్యూరు : తక్కువ ఖర్చుతో కూడిన ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల గ్రామంలో రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉయ్యూరు మండలం, గండిగుంట-2 రైతు సేవ కేంద్రం నుంచి స్థానిక రైతులతో కలిసి వర్చువల్ గా పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, మండల తహసిల్దారు సురేష్, మండల వ్యవసాయ అధికారి నిస్సీ గ్రేస్, పశుసంవర్ధక శాఖ ఏడి రామ్ శేఖర్, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, ఉద్యాన అధికారి మానస, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి ప్రభుత్వం సహకారం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : రైతాంగానికి కూటమి ప్రభుత్వం అన్నివేళలా భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం గుడివాడ రూరల్ మండలం మోటూరు పరిసర గ్రామాల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని కూటమి నేతలతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిర్వహించారు. జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, నాయకులు చీకటి శేషగిరిరావు, గొర్రె పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

మర్రివాడలో ధాన్యపురాశులను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల పరిధిలోని మర్రివాడలో రోడ్డుపై ఆర బోసిన ధాన్యాన్ని కలెక్టర్ డికే బాలాజీ బుధ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ధాన్యం తేమ శాతం ఎంత ఉందని రైతుల్ని అడగగా 23 శాతం అని తెలిపారు. రైతులందరూ ఒక్కసారిగా కోత కోయడంతో వాతావరణ మార్పుతో తేమ శాతం ఎక్కువ ఉందని అన్నారు. ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడవద్దని గోనె సంచులు విషయములో గత సంవత్సరము కన్నా 30 లక్షలు గోను సంచులు సిద్ధం చేశామని తెలిపారు. టార్పాలిన్లు అందరికీ ఇవ్వకుండా కొంతమందికి ఇచ్చారని రైతులు తెలుపగా స్పందించిన కలెక్టర్ అధికారులతో మాట్లాడి అవసరమైన రైతులందరికీ టార్పాలిన్ లు అందించాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్

విశాలాంధ్ర-చల్లపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించుకోవాలనీ, దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి రైతులకు సూచించారు. బుధవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం, పురిటిగడ్డ, పాగోలు, మంగళాపురంలలో పర్యటించి ధాన్యం ఆరబోసుకున్న రైతులతో మాట్లాడారు. చల్లపల్లిలోని మెహెర్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం సేకరణ గురించి వివరాలు తెలుసుకున్నారు. సొసైటీల సీఈవోలు, రైతులు, కొనుగోలు కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రామానగరంలో దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-చల్లపల్లి : వికలాంగుల ఐక్యసేవాసంఘం రామానగరం వారి ఆధ్వర్యంలో రామానగరం కమ్యూనిటీ హాలులో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మదర్ థెరిస్సా సంస్థ నిర్వాహకులు గురుప్రసాద్, లయన్ క్లబ్ మాజీ అధ్యక్షుడు అడపా గురవయ్య, సిహెచ్. సుధాకర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో రైతన్నా మీకోసం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలంలోని రైతుసేవా కేంద్రాల్లో బుధవారం రైతన్నా మీకోసం నిర్వహించారు. మండల పరిధిలోని యార్లగడ్డలోలో చల్లపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకృష్ణ పాల్గొని రైతన్నా మీకోసం కార్యక్రమ ఆవశ్యకతను రైతులకు తెలిపారు. వీఏఏలు, సొసైటీల సీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

రైతు ఆదాయం పెంపుతో రాష్ట్రం సుభిక్షం : మంత్రి రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : గుండుపాలెంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.గుండుపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రైతులతో పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించామని, పంట కొనుగోలు చేసిన 24 గంటల్లో నగదు జమ చేస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ భరోసా కేంద్రాన్ని పరిశీలించి రైతులకు అందిస్తున్న పథకాలను, వారి సమస్యల గురించి అధికారులతో మాట్లాడారు. పశువులకు దాణా, వాటికి అందించే డైనోప్రోస్ట్ ఇంజక్షన్ల ప్రాధాన్యతను రైతులకు వివరించారు. రైతుల సమస్యలను రాతపూర్వకంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం రూరల్ మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, రైతు అధ్యక్షులు గోపు సత్యన్నారాయణ, సీఎస్‌ఎస్ అధ్యక్షులు తూమాటి బసవ శంకర రావు, నీటి సంఘాల అధ్యక్షులు వెంకయ్య, లంకె నారాయణ ప్రసాద్, సోమశేఖర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

దోకిపర్రు మహాక్షేత్రంలో ధ్వజారోహణం

విశాలాంధ్ర - గుడివాడ : గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దశమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం ధ్వజారోహణం వేడుకగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకటకృష్ణారెడ్డి, సుధా దంపతుల పర్యవేక్షణలో కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ పర్యవేక్షణలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంలో పి.నాగిరెడ్డి, ప్రసన్న దంపతులతో పాటు వెంకటలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు. ధ్వజారోహణం నుంచి అవరోహణ వరకు ప్రతిరోజూ భక్తులు దేవదేవుని దర్శించుకుంటే మంచి కలుగుతుందని తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి వారు దోకిపర్రు గ్రామంలో శేష, హంసవాహనంలో విహరించారు.

దోబూచులాడుతున్న వరుణుడు

విశాలాంధ్ర,ఉయ్యూరు : దిత్వా తుపాను ప్రభావంతో అకాశంమబ్బులు కమ్మి తేలికపాటి వర్షం, జల్లులు కురుసున్న పరిస్థితుల్లో కోతకోసి రోడ్లపై రాశులు పోసి తడవకుండా పట్టాలు కప్పి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కోతకోయకుండా ఉన్న పొలాల్లో పంట తుపాను, వర్షానికి నేలవాలి నష్టపోతామన్న భయంతో కొందరు రైతులు హడావిడిగా కోయించి రోడ్లు, ఖాళీ స్థలాల్లో రాశులుపోసి వాటిపై పట్టాలు కప్పారు. ఈ పరి స్థితుల్లో మూడురోజులుగా మబ్బులు కమ్మి వర్షపు జల్లులతో పాటు, కొన్నిచోట్ల తేలిక పాటి వర్షం కురుస్తూ ఉండటంతో రోడ్లపైన, పల్లపు ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీరు ధాన్యంరాశి కిందకు చేరుకుని అడుగుభాగం తడిసిపోవడంతో సంచుల్లోకి ఎత్తి వే రే చోటకు తరలించేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. బుధవారం ఉదయం తేలిక పాటి వర్షం కురవడంతో కలవపాముల- కాటూరు రోడ్డులో పోసిన ధాన్యంరాశి చుట్టూ నీరు నిలచి అడుగున తడిసి పోయింది. దీంతో రైతులు సంచుల్లోకి ఎత్తి వేరే చోటకు తరలించి బస్తాలు లాటు వేసి పట్టాలు కప్పుతూ పాట్లుపడ్డారు.

అంగవైకల్యం అని కుంగిపోకుండా విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయం : ఎండీఓ బాలాజీ

విశాలాంధ్ర-గుడివాడ : విద్యార్థులకు అత్యుత్తమంగా బోధిస్తు గుర్తింపు తెచ్చుకున్న అంగ వైకల్యం ఎవరోధం కాదని నిరూపించిన ఉపాధ్యాయురాలు గీతాలక్ష్మీ సత్కరించడం అభినందనీయమాని ఎంఇఓ బాలాజీ అన్నారు. బుధవారం గుడివాడ మండలం లోని మునిసిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో వరల్డ్ డిజబిలిటి డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా ఎంఇఓ బాలాజీ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేయుచున్న గీతామహాలక్ష్మిని వరల్డ్ డిసబిలిటీ డే సందర్భంగా సత్కరించడం గొప్ప విషయమన్నారు.

ఆటో మ్యూటేషన్ సులభతరం : కమిషనర్

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణ ప్రజల సౌలభ్యం కోసం గుడివాడ పురపాలక సంఘ పరిధిలో ఆటో మ్యూటేషన్ (రిజిస్ట్రేషన్ సమయంలోనే ఇంటి పన్ను పేరు మార్పు) ప్రవేశ పెట్టిందని కమిషనర్ మనోహర్ బుధవారం తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇళ్ళు, ఖాళీస్థలములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు జరుగునపుడు రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటుగా ఇంటి పన్ను పేరు మార్పునకు సంబంధించిన మ్యూటేషన్ ఫీజు కూడా చెల్లించాలన్నారు.

శ్రీలక్ష్మిగణపతి హోమంలో పాల్గొన్నండి : ఆలయ ఇఓ వాసు

విశాలాంధ్ర-గుడివాడ : మెయిన్‌రోడ్‌లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 8వ తేది సోమవారం సంకష్ట హర చతుర్థి సందర్భముగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ యార్లగడ్డ వాసు బుధవారం తెలిపారు. హోమం పూజ చేయించు కొను భక్తులు రూ.516 దేవస్థానం కౌంటర్‌లో చెల్లించి మీ గోత్ర నామములు నమోదు చేయించుకోవాలన్నారు.

పోరంకి రైతన్న మీకోసంలో పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-పెనమలూరు : కూటమి ప్రభుత్వం రైతన్న సేవలో పని చేస్తుందని దుర్గా మల్లేశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్‌బాబు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆదేశంతో పోరంకిలో రైతన్న మీకోసం కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ మంచినేని పరమేష్ ఆధ్వర్యంలో రైతులు పండించిన ధాన్యం వర్షాలకి తడవకుండా వాటర్ ప్రూఫ్ పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వెలగపూడి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షాలకు తడిస్తే రైతు నష్టపోతారని ఉద్దేశంతో సీఎం ముందుచూపుతో కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకుల ద్వారా వాటర్ ప్రూఫ్ పట్టాల పంపిణీకి ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షులు సాయి సుధా, తాడిగడప మున్సిపాలిటీ బీసీ సెల్ అధ్యక్షులు అంగిరేకుల మురళి, సిరిగిరి మధుసూదన్ రావు, యాళ్ల చక్రవర్తి పాల్గొన్నారు.

పంచ సూత్రాలతో రైతులకు లాభసాటి సాగు : ఎమ్మెల్సీ ఆలపాటి

విశాలాంధ్ర ఘంటసాల: రైతన్నా మీకోసం పంచ సూత్రాలు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతాయని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఘంటసాలలోని రైతు సేవా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నిర్వహించిన రైతన్నా మీ కోసం సభ లైవ్ తిలకించారు. రైతులతో మాట్లాడి వారికి ఈ కార్యక్రమం ప్రయోజనాలు వివరించారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటునిస్తోందన్నారు. కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ డీ.సుధారాణి తమ ప్రాంగణంలో చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లూరి ఫణి హరిప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాడికొండ చిన్నా, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్ష, తహసీల్దార్ విజయప్రసాద్, ఏఓ అనూష, వీఏఏలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ 51వ జిల్లా మహాసభలు

విశాలాంధ్ర-ఉయ్యూరు : ప్రభుత్వ వైద్య కళాశాలలను పి పి పి విధానం నుండి వెనక్కి తీసుకోవాలని డిగ్రీ పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని గతంలో ఉన్న పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉయ్యూరులోని నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో బుధ గురువారాల్లో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 51వ మహాసభలో ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను జిల్లా వ్యాప్తంగా పూర్తిగా నిషేధించాలని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సభ అనంతరం విద్యార్థులు ఉయ్యూరు సెంటర్లోని ప్రధాన రహదారి వెంట ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మండల కార్యదర్శి హారిక బి కీర్తి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్న సేవలోనే కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రైతన్నల సేవలోనే కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందనీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. కంచడంలో బుధ వారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్నా నీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్యతిది .గా పాల్గొని మాట్లాడుతూ రైతుల ఇళ్ల వద్దకు నేరుగా వెళ్ళి వ్యవసాయంలో రాబడికి తీసుకోవాల్సిన చర్యలు రూపొందించి, పంచసూత్రాల రూపంలో రైతుకు తెలియచేస్తూ, పంటలో దిగుబడి సాధించేలా రైతుకు తోడ్పాటు ఇచ్చేవిధంగా, రైతు వద్దకు నేరుగా వచ్చిందని అన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

పేరు మార్పు

నా క్లైయింట్ అయిన కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుటపల్లి గ్రామం, డోరు నెం. 2-244 కాపురస్తుడైన **గోగులమూడి వెంకటరత్నం, తండ్రి : (లేటు) జరా చంద్రుడు** అను వారు జాతక మరియు జన్మ నక్షత్ర కారణాల వలన నా క్లైయింట్ పేరును పాత పేరు **గోగులమూడి వెంకటరత్నం, కొత్తపేరు గోగులమూడి వెంకటరతన్**‌గా మార్పు చేసుకొనుచున్నారని యిందుమూలముగా తెలియజేయడమైనది.

Ch. Janardhanarao, MBA, LLB, Advocate, Ganavaram, Cell : 9395534644.

CHANGE OF NAME

I, **MIKKILINENI RAJA SRI, (Old Name)** W/o. MIKKILINENI MADHU, R/o. Door No. 11-25, Challapalli Village, Challapalli Mandal, Krishna District, Andhra Pradesh, India., i have changed my name as **(New Name) MIKKILINENI RAJASRI W/o. MIKKILINENI MADHU.** Hereafter my name is known as **(New Name) MIKKILINENI RAJASRI.**

పోరాటయోధుడు పోట్రు అంతిమ వీడ్కోలు

విశాలాంధ్ర-విజయవాడ: నగర కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు పోట్రు వెంకటేశ్వరరావు మరణవార్త తెలుసుకొని పార్టీలకు అతీతముగా పలువురు నాయకులను వారి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం బుధవారం పోట్రు అంతిమ యాత్ర ఆయన నివాసం నుండి ప్రారంభమై, బావాజీపేట, దుర్గాపురం, ఊర్వశి సెంటర్ మీదుగా హనుమాన్ పేట లోని పార్టీ కార్యాలయానికి చేరుకోగా నగర పార్టీ కార్యదర్శి కామ్రేడ్ కోటేశ్వరరావు పూలమల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.దుర్గాభవాని, రాష్ట్ర నాయకులు సిహెచ్.కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, టి.తాతయ్య, నగర నాయకులు లంక దుర్గారావు, బుట్టి రాయప్ప, కె.వి.భాస్కరరావు, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, మూలి సాంబశివరావు, అప్పురుబోతు రాము, ప్రొఫెసర్ సి.నరసింహారావు, సీపీఎం నాయకులు సిహెచ్.బాబురావు, దోనేపూడి కాశీనాథ్, వైసిపి నాయకులు మల్లాది విష్ణు, పునూరి గౌతమ్ రెడ్డి, టీడీపీ నాయకులు ముప్పా వెంకటేశ్వరరావు,

నవనీతం సాంబశివరావు తదితరులతో పాటు వివిధ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ: ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ బుధవారం విజయవాడ రూరల్ నున్నలో పర్యటించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు మద్దతుధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోవాలని దళారులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని పేర్కొన్నారు. జిల్లాలో 150 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. వాతావరణం మార్పు కారణంగా కల్లాల్లో ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలుతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యగా 2,200 టార్పాలిన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్థానిక చౌక ధరల దుకాణాన్ని కూడా జేసీ తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు సరుకుల పంపిణీ రికార్డులను పరిశీలించారు.

గిరి ప్రదక్షణ ప్రదేశాల్లో సౌకర్యాలు పెంచండి : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భవాని దీక్ష విరమణకొచ్చే యాత్రికులకు, గిరి ప్రదక్షణ ప్రదేశాల్లో సౌకర్యాలను మరిన్ని పెంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ బుధవారం కృష్ణవేణిఘాట్, బ్రాహ్మణ వీధి, అంబేద్కర్ రోడ్, కేటి రోడ్ ప్రాంతాల్లో పర్యటించి భవాని దీక్ష విరమణకు వచ్చే యాత్రికులకు నగరపాలక సంస్థ చేసే వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరాశరన్నవ రాత్రుల ఉత్సవాల వేడుకల్లో నగరపాలక సంస్థ చేసిన ఏర్పాట్లు కంటే భవాని దీక్ష విరమణకు వచ్చే భవాని భక్తులకు మరిన్ని సౌకర్యాలు పెంచాలని, ఇంజనీరింగ్ అధికారులు 50 ప్రదేశాలలో త్రాగునీటి పాయింట్లు, 15 ప్రదేశాలలో తాత్కాలిక మరుగుదొడ్లు ప్రతిపాదించగా, గిరి ప్రదక్షిణ చేసే ప్రదేశాల్లో త్రాగునీటి పాయింట్లు మరుగుదొడ్లను మరిన్ని పెంచాలని రెండు రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ యుటీ ఫర్హీన్ జాహిద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జునరావు, ఇంచార్జ్ సీఈ పి.సత్యకుమారి, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, ఈఈ జె.శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో అగ్ని ప్రమాదా నివారణకు వీఎంసీ అధికారులు ముందస్తు అవగాహన కల్పించారు. ఈ మేరకు బుధవారం బందర్ రోడ్డులోని డి-అడ్రస్ మాల్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలు, ప్రమాద నివారణ పరికరాలను ఉపయోగించే విధానం, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.నరేష్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో ఆహార నాణ్యతను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్థానిక భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్‌లోని అన్నా క్యాంటీన్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం పరిశీలించారు. ఆయన క్యాంటీన్‌లో అన్నం తిని పరిశిలించి అనంతరం మాట్లాడుతూ ప్రతి అన్న క్యాంటీన్‌లోని నోడల్ ఆఫీసర్లు ఖచ్చితంగా ఏదో ఒక సమయంలో ఎప్పుడో ఒకసారి ఆకస్మికంగా ఆహార నాణ్యతను పరిశీలించేందుకు అక్కడ ఆహారం తీసుకోవాలని, తద్వారా ఆహార నాణ్యత ఖచ్చితంగా తెలుస్తుందని అన్నారు. అక్కడికి వచ్చే ప్రజలను తరచుగా వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ ఉండాలని ప్రతి రోజు పర్యవేక్షిస్తూ అన్న క్యాంటీన్‌లో ఉండే వసతుల్లో ఎలాంటి మరమ్మతులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ యుటి ఫర్హీన్ జాహిద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో పందులు తిరగడం నిషేధం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో పందులు తిరగడం నిషేధమని, వాటికి కేటాయించిన పునరాసానికి తరలించాలని అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్‌రెడ్డి అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.అర్జునరావు సూచనల మేరకు ప్రధాన కార్యాలయంలో బుధవారం పందుల పెంపకం దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో పందుల స్వైర విహారం నిషేధమని నగరంలో ఎక్కడా పందుల సంచారం ఉండరాదని అన్నారు. పందులను కేటాయించిన పునరావస కేంద్రాల్లో ఉండాలని, లేనిచో చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని వారికి తెలిపారు.

బీపీఎస్, ఎల్ఆర్ఎస్ అమలు పురోగతిపై సమీక్ష



విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో బీపీఎస్, ఎల్ఆర్ఎస్ అమలు పురోగతిపై స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం సంబందిత అధికారులతో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీపీఎస్, ఎల్ఆర్ఎస్ అమలు పురోగతి, పీబీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, డిస్‌ప్లే పరికరాల ఫీజు జీవో అమలు, టీడీఆర్ ఫైళ్ల పరిశీలన, ఆర్‌డీపీలు సిద్ధం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. భవనాల క్రమబద్ధీకరణ, లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకాలపై పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు మోహన్ బాబు, రాంబాబు, పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

బూత్ లెవెల్‌లో పటిష్టంగా ఉండాలి

విశాలాంధ్ర, మైలవరం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం బూత్ వ్యవస్థ పటిష్టతకు కార్యాచరణ విధానంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్ 210,211వ బూత్ లో డివిజన్ ప్రెసిడెంట్, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్ లతో ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ 54, 55వ డివిజన్ పరిశీలకులు దొండపాటి విజయ్ కుమార్ సమావేశం నిర్వహించి 207వ బూత్ లో పార్టీ పటిష్టతకు సంబంధించి సమీక్ష నిర్వహించి నాయకులు, కార్యకర్తల సూచనలు తీసుకొని పార్టీ బలోపేతానికి కార్యాచరణ రూపొందించామన్నారు.

నేడు డివిజినల్ డెవలప్‌మెంట్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర,ఉయ్యూరు : గుండిగుంట సచివాలయం-2 అవరణలో డివిజినల్ డెవలప్మెంట్ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గురువారం ఉదయం 11 గంటలకు వర్చువల్ ప్రారంభించనున్నట్టు ఎంపీడీఓ శేషగిరిరావు తెలిపారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా హాజరుకానున్నట్టు తెలిపారు.

పంటసిరులకు పంచసూత్రాలు

- సాంకేతికతనూ వ్యవసాయ పనులకు జోడించండి

- అన్నదాతలతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే పంచ సూత్రాల లక్ష్యమని, రైతులు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం నందిగామ మండలం, ఐతవరంలోని రైతుసేవా కేంద్రంలో జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల రైతుసేవా కేంద్రంలో పాల్గొని గౌరవ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని వివరించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగం, లాభాలు ఎక్కువగా వచ్చే ఉద్యాన పంటలను సాగు చేయడంతో పాటు వ్యవసాయ డ్రోన్లు, యంత్ర పరికరాలను ఉపయోగిస్తూ అగ్రీ టెక్‌కు చేరువకావాలన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువులు, జీవాల పెంపకం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఐకే శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ముగిసిన సెంట్రల్ జోన్ ఫుట్‌బాల్ టోర్నీ పోటీలు

విశాలాంధ్ర, మైలవరం : 2025 -26 సంవత్సరానికి, స్థానిక ఎల్‌బిఆర్‌సిఈ కళాశాలలో 2-12-2025నుండి 3-12-2025 వరకు జె ఎన్ టి యు కాకినాడ సెంట్రల్ జోన్ ఫుట్బాల్ ఇంటర్ కాలేజ్ పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ టోర్నమెంట్ ను జయప్రకాశ్ రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ కే అప్పారావు లు ప్రారంభించగా, ఈ టోర్నమెంట్లో జే ఎన్ టీ యు కాకినాడ కేంద్రంగా 11 ఇంజనీరింగ్ కళాశాల ఫుట్బాల్ టీమ్ లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో ప్రథమ స్థానం విఆర్ సిద్దార్థ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విజయవాడ, ద్వితీయ స్థానం సార్‌సిఆర్‌రెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ ఏలూరు, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ, విష్ణు ఇంజనీరింగ్ కాలేజీ భీమవరం తృతీయ స్థానాలు సాధించగా, సెలక్షన్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్, ఎల్ కృష్ణారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి రాజ్ కుమార్, ఎం బేబీ రాణి, పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో ప్రతిభను వెలికి తీయాలి

విశాలాంధ్ర, విస్సన్నపేట : దివ్యాంగుల్లో సహజంగా ఉన్న ప్రతిభను వెలికి తీయటం ద్వారా అద్భుతాలు సాధించవచ్చని ఎంపీడీవో సిహెచ్. చిన్నరాట్నాలు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం జరిగిన దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులకు ఉపకరణాలు అందజేశారు. ఎమ్మీవో సుధాకర్, పంచాయతీ ఈవో కె.హరికృష్ణకుమార్, ఫిజియోథెరపీ నిపుణుడు డా.శ్రీనివాస్, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు ఎం.కృష్ణ ప్రసాద్, డి.రాముడు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పారాయణంలో జయలక్ష్మికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-గంపలగూడెం : భగవద్గీత కంఠస్థ పారాయణంలో గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన కంభంపాటి. ఆనందబాబు భార్య జయలక్ష్మి గోల్డ్ మెడల్ సాధించారు. మైసూర్ దత్తపీఠం వారు నిర్వహించిన ఆన్లైన్ పోటీల్లో ఆమె ప్రతిభ కనబరిచింది. గీతా జయంతి సందర్భంగా మైసూరు దత్తపీఠంలో సచ్చిదానంద సద్గురు స్వామీజీచే ఆమెకు మెడల్ ప్రశంసాపత్రాన్నిఅందుకున్నారు.

ముమ్మరంగా సీసీ కెమేరాల ఏర్పాటు

టూ టౌన్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 471

సీఐ కొండలరావు పర్యవేక్షణలో దాతల సహకారంతో ఏర్పాటు

విశాలాంధ్ర -విజయవాడ (క్రైమ్): విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు ముమ్మరంగా సాగుతోంది. ప్రజా భద్రతకు పెద్దపీట వేస్తూ సీఐ కొండలరావు పర్యవేక్షణలో దాతల సహకారంతో స్టేషన్ పరిధిలోని ప్రతి ఏరియాలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు 471 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిలో 325 ట్రూ వ్యూ సీసీ కెమెరాలు కాగా, మరో 146 ప్రామా కెమెరాలు ఉన్నాయి. టూ టౌన్ స్టేషన్ పరిధో ఎటువంటి నేరం జరిగినా క్షణాల్లో నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. అదేవిధంగా నేరస్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి నేరాలను నియంత్రించే అవకాశం ఉంటుందని చెప్పారు.టూ టౌన్ స్టేషన్ పరిధిలో ఎటువంటినేరాలకు పాల్పడినా నిందితులు తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

నేత్రదానం

విశాలాంధ్ర, గంపలగూడెం : గంపలగూడెం గ్రామానికి చెందిన కంచర్ల. బిక్షా వతి (82) బుధవారం ఉదయం 8 గంటలకు అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తిరువూరు లయన్స్‌క్లబ్ ప్రతినిధి, న్యాయవాది గోగిరెడ్డి కృష్ణారెడ్డి నేత్ర దానం గురించి వివరించి కుటుంబ సభ్యుల అనుమతి తో మృతురాలి నేత్రాలను విజయవాడ ఎల్.వి.ప్రసాద్ ఐ ఆసుపత్రి వైద్యులు కార్నియ స్వీకరించారు. బిక్షావతికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

రోడ్డున పడ్డ బతుకులు

-42 ఇల్లు నిర్ధాక్ష్యంగా కూల్చివేతలు

-కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న నివాసితులు

-భవానీపురంలో చోటుచేసుకున్న ఉద్రిక్తత

విశాలాంధ్ర-విజయవాడ: ఎంతో కష్టపడి పొగుచేసుకున్న డబ్బుతో స్థలాలు కొనుగోలు చేసుకుని నిర్మించుకున్న ఇళ్లను అధికారులు కూల్చివేశారు. దీంతో 25సంవత్సరాలుగా 42 ఇళ్లల్లో నివాసం ఉంటున్న బాధితులు రోడ్డున పడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా నలుగుతున్న ఈ వివాదం లక్ష్మీ రామ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి అనుకూలంగా కోర్టు వచ్చిందంటూ బుధవారం భవానీపురం జోజినగర్‌లో హడాహుడిన బుల్డోజర్లతో ఇళ్లను నిర్ధాక్ష్యంగా నెలమట్టం చేశారు. ఈ ప్రదేశం చుట్టూ ప్రహరీగోడను నిర్మించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కూల్చివేత పర్వాన్ని బాధితులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. తమ కష్టార్జితంతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయడంపై నివాసితులు ఒక్కసారిగా కన్నీరుమున్నీరయ్యారు. తమకు న్యాయం జరిగేందుకు కోర్టును ఆశ్రయిస్తామని నివాసితులు ప్రకటించారు. అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేత ప్రక్రియను కొనసాగించారు వివరాల్లోకి వెళితే ఈ అంశం సుమారు పాతికేళ్లుగా న్యాయస్థానాల్లో నలుగుతోంది. గతంలో ఓ వ్యక్తి నుండి స్థలాలను కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. ఈ స్థలం హక్కులు తమకే ఉన్నాయని లక్ష్మీ రామ సొసైటీ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ప్రాథమికంగా సొసైటీకి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆ తరువాత ఆ స్థలాలను కొనుగోలు చేసిన వ్యక్తులు కూడా కోర్టులో కేసులు వేశారు. ఈ సుదీర్ఘ న్యాయ పోరాటం తరువాత ఈ భూమిపై లక్ష్మీ రామ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి యాజమాన్య హక్కు ఉన్నట్లు కోర్టు ధృవీకరించడంతో ఇళ్లను కూల్చివేసే ప్రక్రియను చేపట్టారు.

18న ఏపీఎన్జీవో ఎన్నికలు

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట తాలూకా(విస్సన్నపేట, రెడ్డిగూడెం, చాట్రాయి మండలాలు)కు సంబంధించిన ఏపీ ఎన్జీవో సంఘం ఎన్నికలు డిసెంబరు 18వ తేదీన నిర్వహించనున్నట్లు సంఘం మహిళా విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శి కె.శివలీల తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించిన నియమావళిని బుధవారం ఆమె వెల్లడించారు. సంఘం ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల నుంచి విస్సన్నపేటలోని ఏపీ ఎన్జీవో కార్యాలయంలో ఈనెల 10వ తేదీ ఉదయం 10.30గంటల నుంచి 12.30గంటల వరకు నామినేషన్లను స్వీకరించటం జరుగుతుందన్నారు. నామినేషన్ల పరిశీలన అనంతరం మధ్యాహ్నం 2గంటల వరకు ఉపసంహరణకు గడువు ఉంటుందని పేర్కొన్నారు. 18వ తేదీ ఉదయం 9గంటల నుంచి ఒంటిగంట వరకు ఓటింగ్, 2గంటల నుంచి కౌంటింగ్, విజేతల ప్రకటన ఉంటుందన్నారు. సంఘ సభ్యులంతా ఈ ఎన్నికల్లో పాల్గొనాలని ఆమె సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు మృతిచెందగా, మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఖమ్మం జిల్లా అశ్వారావుపేటకు చెందిన మేకల దుర్గాప్రసాద్(70), అతని బంధువు అదే గ్రామానికి చెందిన జమ్మిలిశెట్టి నాగేంద్రరావుతో కలసి తమ లారీలో నూజివీడు వెళుతూ, స్థానిక నూజివీడు రోడ్డు మార్జిన్లో లారీని నిలిపారు. ఇరువురూ వాహనం దిగి టైర్లలో గాలి పరిశీలన చేస్తుండగా, నూజివీడు వైపు నుంచి వేగంగా వస్తున్న మరో మినీ లారీ ఇరువురినీ ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను 108 వాహనంలో నూజివీడు తరలించగా, అప్పటికే దుర్గాప్రసాద్ మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రగాయాలపాలైన నాగేంద్రరావును మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు.

దివ్యాంగులు ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎంపీడీవో రూపవతి

విశాలాంధ్ర-వీరులపాడు: జుజ్జూరు మండల పరిషత్తు పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిని రూపవతి మాట్లాడుతూ మనం ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే అంగ వైకల్యం అడ్డంకి కాదని, మన అభివృద్ధికి అంగవైకల్యం ఏమాత్రం అడ్డు రాదని నిరూపిస్తూ ఎందరో ఉన్నత స్థాయిలకు ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రూపవతి, విద్యాశాఖ అధికారులు పాల్ కెనడి, వెంకయ్య, భవిత సెంటర్ ఉపాధ్యాయులు, హెచ్‌ఎం, డిసిసి చైర్మన్ కాపా రాంబాబు, జుజ్జూరు సహకార సంఘ అధ్యక్షుడు ఎస్.కె.రహంతుల్లా, తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మూరి శేషు, తదితరులు పాల్గొన్నారు

అంగవైకల్యం శరీరానికి మాత్రమే ఆలోచనకు కాదు : కోయసుధ

విశాలాంధ్ర, మైలవరం : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మైలవరం లోని భవితసెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటపాటలు నిర్వహించి, దాతల సహకారంతో భోజనం, బహుమతులు ఇచ్చారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్టీ కోయ సుధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పెద్దలు కొప్పు సత్యనారాయణ, శ్రీపద్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ హెచ్ ఎమ్ నాగలత,భవితసెంటర్ హెచ్ ఎమ్. రాధారాణి,వినయకుమారి కనక దుర్గ ట్రస్ట్ కార్యదర్శి. విజయలక్ష్మిట్రస్ట్ సభ్యులు ఝాన్సీ లక్ష్మీబాయి, కె.నాగమణి, కె.కవిత, ధనలక్ష్మి, శ్రీలక్ష్మి, పాల్గొన్నారు.

దివ్యాంగులు ప్రభుత్వం సేవలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ

విశాలాంధ్ర -కంచికచర్ల : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు మండల కేంద్రమైన కంచికచర్లలో బుధవారం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ ఆవరణలోను, కంచికచర్ల ఎంపీపీ స్కూల్‌లోను జరిగిన కార్యక్రమాల్లో ఎంఈఓ బి. బాలాజీ, గ్రంథాలయ అధికారి అమరేశ్వరిలు మాట్లాడుతూ దివ్యాంగుల కొరకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యా లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురునాథం, ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం పి లక్ష్మి, ఉపాధ్యాయులు వెంకట్రావు, లక్ష్మయ్య, నాగమణి, క్రాఫ్ట్ టీచర్ కనకారావు పాల్గొన్నారు.

దత్తత గ్రామంలో స్పెషల్ క్యాంప్

విశాలాంధ్ర, మైలవరం : లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళా శాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో దత్తత గ్రామమైన మొరుసు మల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వికసిత్ భారత్, మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, సూర్య ఘర్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం అనే అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి కళాశాల ఎలక్ట్రికల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం ఉమారాణి మైలవరం ఎలక్ట్రికల్ ఏఈ గార్లపాటి రమేష్ బాబు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిం చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి శివ హరిప్రసాద్ వికసిత్ భారత్, మేకిన్ ఇండియా మేడిన్ ఇండియా అనే అంశాలపై తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ ఎస్ ఉమామహేశ్వర్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్ చల్లా సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రకటన

In the court of the III Additional Junior Civil Judge-cum-III Additional Judicial Magistrate at Vijayawada
I.A. No.860/2018
in
O.S. No.1017/2018

Between:
Karumuri Saraswathi ...plaintiff

And

1) District administration Rep. by District Collector, Krishna Dist.
2) The Sub-collector, Krishna District
3) The Tahsildar, Kankipadu Village
4) The Incharge/ O.S.D. Indiramma Housing Scheme Project, Vijayawada ...Defendant

పై నెంబరు దావాలోని 2వ, 3వ మరియు 4వ ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక, కాల యాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీరు ఇరువురు ది.09-12-2025 ఉదయం10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల ఈ దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

సి.మల్లిఖార్జున శర్మ
వాది తరుపు న్యాయవాది, విజయవాడ

CHANGE OF NAME

I **VALLABHANENI MANIKANTHA** (old name) S/o **Rajendra Vallabhaneni**, resident D.No. 120/1, Flat No.104, Raghava Recidnecy, Tulasi Nagar Lane 2, VJA, NTR district 520010 AP. I have changed my name to **VALLABHANENI MANIKANTA**, S/o **Rajendra Vallabhaneni**. Hereafter my name is known as **VALLABHANENI MANIKANTA**

CHANGE OF NAME

I, **DIATHAGUNJA M ANNAPURNA VENKATALAKSHMI**, D/o. Diathagunja Rama Swamy, Resident of D. No: 7-34, Main Road, Kaikaluru, Eluru District, A.P., India. I have changed my name from **DIATHAGUNJA LAKSHMI (Old Name)** to **DIATHAGUNJA M ANNAPURNA VENKATALAKSHMI (New Name)** henceforth I am being called **DIATHAGUNJA M ANNAPURNA VENKATALAKSHMI**, D/o. Diathagunja Rama Swamy, for all purposes.

CHANGE OF SURNAME

I, KATARI AMELEMMA (Old Surname) W/o KOTARI THIRUMALAIAH resident of SANIKAVARAM (PO), Peda Araveedu (Md) Prakasham District, Andhra Pradesh, India., I have Changed my surname as **KOTARI AMELEMMA (New Surname)** W/o KOTARI THIRUMALAIAH. Hereafter my surname is known as **KOTARI AMELEMMA(New Surname)** W/o KOTARI THIRUMALAIAH.

CHANGE OF SURNAME

I, KATARI NAGESWARA RAO (Old Surname) S/o THIRUMALAIAH resident of SANIKAVARAM (PO) Peda Araveedu (Md), Prakasham District, Andhra Pradesh, India., I have Changed my surname as **KOTARI NAGESWARA RAO (New Surname)** S/o THIRUMALAIAH. Hereafter my surname is known as **KOTARI NAGESWARA RAO (New Surname)** S/o THIRUMALAIAH.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేయం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : 75 సం.ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపి ఎన్జీఓ సంఘం ప్రభుత్వంతో జరిపిన చర్చల ఫలితంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అడుగులు ముందుకు పడుతున్నాయని, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేయబోమని ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి తెలిపారు.గాంధీనగర్ లోని ఎన్జీవో హోమ్‌లో జరిగిన నగర శాఖ సర్వసభ్య సమావేశానికి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు లభించే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ఉద్యోగుల ఐక్యమత్యమే సంఘానికి బలం అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రశించే గొంతుక ఏపి ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర సంఘానిదే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు దాదాపు 31 వేల కోట్ల బకాయిలను చెల్లించాల్సి తరుణంలో రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం పై తీసుకువచ్చిన ఒత్తిడి కారణంగా ఉద్యోగులకు సంబంధించి కొంత మేరకు చెల్లింపులు జరిగాయన్నారు. జిల్లా కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 11వేల మంది ఉద్యోగులను ఓపీఎస్ పరిధిలోకి తీసుకొస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, నిర్ణీత వ్యవధిలో ఈ హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. నగర అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర సంఘం చేపట్టే ప్రతి కార్యచరణకు విజయవాడ నగరం నుండే నాంది పలుకుతుందన్నారు.త్వరలో నగరశాఖ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.అనతరం కో-ఆపరేటివ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికైన నగర శాఖ సహాధ్యక్షులు పి రాజశేఖర్‌ను సన్మానించారు.సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కోశాధికారి బి. సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం. రాజుబాబు, డి. విశ్వనాథ్ వి. నాగార్జున కె. శివలీల, నగర కార్యవర్గ సభ్యులు పి. రాజశేఖర్, డిఎస్ఎన్ శ్రీనివాస్, సిహెచ్ మధుసూదనరావు, కాసిం సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

తెనాలిని చెత్త రహిత ప్రాంతంగా చేయాలి : మంత్రి



విశాలాంధ్ర- తెనాలి : తెనాలి పట్టణంలో బుధవారం జరిగిన వివిధ కార్యక్రమాలలో నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. శివాజీచౌక్, దేవీచౌక్ ప్రాంతాలలో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్, రహదారి విస్తరణపై పలు ఆదేశాలు ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయం వద్ద వ్యర్థాల తరలింపు వాహనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఐతానగర్, చినరావూరు పార్క్‌లను సందర్శించి అక్కడ మౌలిక సదుపాయాలపై అధికారులతో మాట్లాడారు. తెనాలిని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలి నూతనంగా వచ్చిన కంపాక్టర్‌ను మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక ప్రారంభించారు. సంక్రాంతి నాటికి తెనాలిలో వీధి దీపాల సమస్య లేకుండా చూడడంతోపాటు రోడ్లకు మరమత్తులు, కాలువల ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అత్తోట నాగమణి, కౌన్సిలర్లు, ఎం.ఈ. శ్రీకాంత్, ఆకుల శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు హరిదాసు గౌరిశంకర్, రవీంద్ర, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు శాస్త్రి, రమణారావు, రవికాంత్, జాకీర్ పాల్గొన్నారు.

పురపాలక సంఘ మెప్మా విభాగం ఆధ్వర్యంలో మహిళా మండలి భవనంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే విధంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని నియోజవర్గ పరిధిలోని మహిళలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ జె.ఆర్.అప్పలనాయుడు, మెప్మా విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ఏడు నేషనల్ అవార్డ్స్ పొందిన తెనాలికి చెందిన యంగ్ జనరేషన్ టీం ఫౌండర్ షేక్ సాదిక్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించారు. 1500 కార్యక్రమాలు నిర్వహించి 25 వేల మందికి సాయం అంది చటంపై భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుతో పాటు మరోఆరు నేషనల్ అవార్డులు సాధించినందుకు అభినందనలు తెలిపారు.

ఉపాధి పొందండి : కలెక్టర్



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నైపుణ్యం పెంపొందించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా పిలుపునిచ్చారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రా ముస్లిం కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఉపాధి ఎక్కడ లభించిన వెళ్ళుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వేతనం తక్కువ అని వెనుకంజ వద్దని, ఆ సంస్థకు అవసరమైన నైపుణ్యం పెంచుకోవడం వలన ఉన్నత అవకాశాలు వస్తాయని చెప్పారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ యువత కోసం అనేక జాబ్ మేళాలను నిర్వహిస్తుందని, యువత వినియోగించుకోవాలని అన్నారు. శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ యువత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్, జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి కొండా సంజీవరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) బుధవారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ జి.లక్ష్మీపతి మాట్లాడుతూ నాసా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసే ప్రాజెక్టులకు తమ విద్యార్థులచే రూపొందించబడిన 'స్పేస్ కాలనీ', 'స్పేస్ హోటల్' అనే ప్రాజెక్టులు ఎంపిక చేయడం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం ఆర్ఐ అప్పాజీ మాట్లాడుతూ ఎంపిక కాబడిన ప్రాజెక్టులను తమ విద్యార్థులు సకాలంలో పూర్తి చేసి దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి, అప్పాజీ, కో-ఆర్డినేటర్ గోపీ, డీన్ అశోక్ నాసా వారు పంపిన ప్రత్యేక కిట్లను విద్యార్థులకు అందజేశారు.

సీహెచ్ఓల సమస్యలు పరిష్కరించాలి

– వినతిపత్రం అందజేసిన ఏపీ ఎంసీఏ రాష్ట్ర నాయకులు



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైద్య ఆరోగ్యశాఖలో సీహెచ్ఓలుగా పని చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉద్యోగులు తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఎంసీఏ సెక్రటరీ సందీప్ కుమార్, ఎన్‌టీఆర్ జిల్లా నాయకులు నీలిమా, నవీన్ వెలగపూడిలోని సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ సెక్రెటరీ సౌరబ్ గౌర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్, నీలిమా, నవీన్‌లు జీతభత్యాల బకాయిల విషయం రాత్రి 8 గంటలకు ఎఫ్ఆర్ఎస్ వేయాలనే నిబంధన వల్ల వచ్చే సమస్యలను వారు సౌరబ్‌గౌర్‌కు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీహెచ్ఓలకు ఇచ్చే జీతం ఇన్సెంటివ్స్ రూపంలో కాకుండా ఫిక్స్‌డ్ జీతం ఇవ్వాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం గత మే నెలలో చేసిన సమ్మె కాలాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి జీతం వేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పరి ష్కార మార్గాలు చర్చించుటకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఏపీ ఎంసీఏ సంఘం నాయ కులను పిలిచి మాట్లాడతానని ఇచ్చిన హామీ మేరకు చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలంలోని కాజా, వెంకటరెడ్డి పాలెం భవిత దివ్యాంగుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నారా లోకేష్ స్ఫూర్తితో నవులూరుకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు మర్రి ఏసుబాబు దివ్యాంగ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళగిరి ఎంఈఓ బాబు హాజరై మాట్లాడుతూ దివ్యాంగుల విద్య, వారి స్వాభిమాన అభివృద్ధికి సమాజం ప్రతి వ్యక్తి తోడ్పాటు అందించాలన్నారు. టీడీపీ నాయకులు మర్రి ఏసుబాబు మాట్లాడుతూ తదుపరి రోజుల్లో కూడా దివ్యాంగుల సంక్షేమానికి సహాయం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దానబోయిన రామరాజు, కుక్కమల్ల విక్రమ్, భాస్కర్ రెడ్డి, స్కూల్ హెచ్ఎం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: చెట్ల కొమ్మలు తొలగించడం డీటీబీ ఏబీ స్విచ్చెస్ రిపేర్ పనులలో భాగంగా గురువారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కృష్ణబాబు నగర్, ఐస్ కంపెనీ రోడ్, జీఎంసీ ఎంప్లాయిస్ కాలనీలో విద్యుత్ ఉండదని గుంటూరు టౌన్-2 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ గురవయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

CHANGE OF NAME

I, BALA CHAMUDESWARI D (Old Name), W/o. KORNEPATI DHARMA KUMAR, Resident of Door No.26-39-121/11B, Sri Ram Nagar 1st Lane, AT Agraharam, Brahmam Gari Temple, Guntur, Guntur District, Andhra Pradesh - 522004. I have changed my name as KORNEPATI BALA CHAMUNDESWARI (New Name) W/o. KORNEPATI DHARMA KUMAR. Hereafter my name is known as KORNEPATI BALA CHAMUNDESWARI (New Name) W/o. KORNEPATI DHARMA KUMAR.

ప్రజా సమస్యలపై లోకేష్‌కు వినతి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి నారా లోకేష్ సీపీఐ ప్రతినిధి బృందానికి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభు త్వం నిజమైన ప్రజా ప్రభుత్వం అని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి సీపీఐ నియోజకవర్గ సమితి నాయకులు వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా వివరించిన సీపీఐ ప్రతినిధి బృందం, అభివృద్ధి పనులకు వేగం చేకూర్చాలని మంత్రిని కోరింది. ప్రతినిధుల బృందం రేవేంద్రపాడు గ్రామం నుంచి మంగళగిరి తెనాలి రోడ్డు వరకు రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించడంతో పాటు రోడ్డుపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చివేయాలని కోరారు. రేవేంద్రపాడు వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై ఉన్న పాత వంతెన స్థానంలో డబుల్ వంతెన నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. చినకాకాని, మంగళగిరి రత్నాల చెరువు, కాజ గ్రామాల్లో వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అవసరమని, నిడమర్రు రైల్వే గేటు, తాడేపల్లిలో ప్యారీ కంపెనీ గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని ప్రతిపాదించారు. మంగళగిరి పట్టణంలో బైపాస్ రోడ్డు నుంచి గౌతమబుద్ధ రోడ్డు వరకు ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల్సిన అవసరాన్ని సీపీఐ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గుంటూరు ఛానల్‌కు రెండు వైపులా రివిట్‌మెంట్ వాల్ నిర్మాణం, గ్రామీణ రైతుల కోసం డొంక రోడ్ల ఆధునీకీకరణను చేపట్టాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని 'బి ఫారం' పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడం, ఇళ్ల స్థలాలు లేని 20 వేల కుటుంబాలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే పోరంబోకు, రైల్వే, ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న కుటుంబాలకు వారికి నివసిస్తున్న స్థలాలపైనే పట్టాలు ఇవ్వాలని సూచించారు. చిర్రావూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుంచి కృష్ణానది వరకు పంట పొలాల్లోకి వెళ్లే రహదారి చిన్న వర్షానికే బురదమయమవుతోందని, రూ.63 లక్షల ఎస్టిమేట్ ఉన్నప్పటికీ పనులు ప్రారంభం కాలేదని గుర్తుచేసి, వెంటనే రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటారన్న నమ్మకాన్ని సీపీఐ నాయకులు వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు కంచర్ల కాశయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ముసునూరి సుహాస్, పట్టణ మాజీ కార్యదర్శి పతేవరపు వెంకట శివప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందారపు యశ్వంత్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు జాలాది నవీన్, ఇంటూరి గోపిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు జిల్లా సీపీఐ వర్క్‌షాప్ : కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరుసిటీ: గుంటూరు జిల్లా పార్టీ శాఖా కార్యదర్శులు, జిల్లా సమితి, మండల సమితి, నియోజకవర్గ సమితి సభ్యుల రెండు రోజుల వర్క్‌షాప్ ఈ నెల 4, 5 తేదీల్లో స్థానిక సీపీఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో జరగనుందని జిల్లా సీపీఐ కార్యదర్శి కోట మాల్యాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4న ఉదయం 10:30 గంటలకు సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రారంభ ప్రసంగం ఇస్తారు. అనంతరం "తత్వశాస్త్రం అంటే ఏమిటి? గతి తార్కిక భౌతికవాద ప్రాముఖ్యత" అనే అంశంపై ఏఐటీయూసీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు చలసాని రామారావు మాట్లాడతారు. మధ్యాహ్నం పార్టీ కార్యక్రమం నిర్మాణంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవీఎస్ మూర్తి విశ్లేషణాత్మక ఉపన్యాసం ఇస్తారు. సాయంత్రం "ప్రజా సంఘాల అవసరం" పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ ప్రసంగిస్తారు. 5న ఉదయం "భారతీయ సమాజం-మనువాదం-మార్క్సిజం" పై ఎస్‌వీ యూనివర్శిటీ రిటైర్డు ప్రొఫెసర్ రాజశేఖర్ ప్రసంగి స్తారు. అనంతరం పార్టీ జాతీయ, రాష్ట్ర మహాసభల నిర్ణయాలు, పార్టీ కర్త వ్యాలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వ రయ్య మాట్లాడనున్నారు. మధ్యాహ్నం జిల్లా పార్టీ నిర్మాణం, పార్టీ సభ్యుల పని విధానంపై ముప్పాళ్ళ నాగేశ్వరరావు, "జిల్లా అభివృద్ధికి ఉన్న అవకాశాలు-సీపీఐ పాత్ర" పై కోట మాల్యాద్రి మాట్లాడతారు. జిల్లాలోని శాఖ కార్యదర్శులు, మండల సమితి సభ్యులు, నియోజకవర్గ సమితి సభ్యులు, జిల్లా సమితి సభ్యులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. పార్టీ శతాబ్ది ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఈ వర్క్‌షాప్‌ను అత్యంత ప్రాముఖ్యతతో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

తెలుగు సాహితికి 'అడుగుజాడ వెలుగుజాడ' గురజాడ

విశాలాంధ్ర- తెనాలి : తెలుగు సాహిత్యం ప్రయోగరీత్యా కొత్తపుంతలు తొక్కేందుకు క్రమవికాసం పొందేందుకు విశేష కృషి చేసిన మహనీయుడు గురజాడ అప్పారావు అని ఇస్కఫ్ రాష్ట్ర నాయకురాలు, యాంకర్ సిహెచ్. శ్రీదేవి అన్నారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయంలో ఇస్కఫ్, తెనాలి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గురజాడ వర్ధంతి సభలో ఆమె మాట్లాడుతూ గురజాడ జీవిత విశేషాలను మహిళలకు తన సాహిత్యం ద్వారా చేసిన సేవలను వివరించారు. తెలుగు కవిత, కథ, నాటకం తదితర ప్రక్రియలను కొత్తబాటలు పట్టించిన ఆయన ప్రతిభా విశేషాలు ఎల్లప్పుడు స్మరణీయమేనన్నారు. నేటి కవులు ఆయన బాటలో పయనించాలని చెప్పారు. అధ్యక్షత వహించిన నాగమణి మాట్లాడుతూ సమకాలీన వ్యక్తుల ధృక్ప దాలను వ్యవస్థలోని లోటుపాట్లను గుర్తించడం బట్టబయలు చేయడం, సంస్కరించడం గురజాడ రచనల్లో మెండుగా కనిస్తాయన్నారు. గాయకురాలు మహిళా విభాగ నిర్వాహకురాలు సిహెచ్ అనూరాధ మాట్లాడుతూ నేడు విస్తృత ప్రాచుర్యం పొందిన కథానిక ప్రక్రియకు గురజాడదే అడుగు జాడ అన్నారు. దేశమంటే మట్టికాదోయ్- దేశమంటే మనుషులని ప్రప్రథమంగా చాటిచెప్పింది గురజాడ అన్నారు. బాల్య వివాహాలపై విస్తృత చర్యలు జరగడానికి ఆనాడు ఆయన రాసిన నాటకం దోహదపడిందన్నారు. స్త్రీలు ఎన్నటికి ఆయన్ని మరచిపోకూడదన్నారు. ప్రొఫెసర్ లలితానందప్రసాద్, గురజాడ సాహిత్య విశ్లేషణ చేశారు. సభలో బి.సుజాత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

– ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వత్ రఘువీర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేఎల్ యూనివర్శిటీలో విద్యార్థి ఆత్మహత్య ఘటనలో యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థికి న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందారపు యశ్వంత్ రఘువీర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కొత్తపేట మల్లయ్య లింగం భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో యశ్వంత్ రఘువీర్ మాట్లాడారు. కేఎల్ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న వారి సురేష్ అనే విద్యార్థి (బాపట్ల జిల్లా కొత్తపాలెం) ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవటం పై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ యూనివర్సిటీలో వేలకు వేలు, లక్షలకు లక్షలు ఫీజులు కట్టి చదువుతుంటే యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల బాగోగులు చూసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటి అని ప్రశ్నించారు. విద్యార్థి చనిపోతే యాజమాన్యం, సిబ్బంది చనిపోయిన శవాన్ని ఎవరికీ తెలియకుండా గోనె సంచుల్లో పెట్టుకొని బయటకు తీసుకెళ్లటం దుర్మార్గమన్నారు. యూనివర్సిటీలో విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. యూనివర్శిలో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మృతి పై సమగ్ర విచారణ జరిపి, కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కళాశాల యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి అమర్నాథ్, నగర నాయకులు అజయ్, ఆనంద్, తేజ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ దస్తావేజులతో భూముల విక్రయం

– దందాలకు అడ్డుకట్ట వేయాలని చిన్నకాకాని రైతుల డిమాండ్

విశాలాంధ్ర-మంగళగిరి : రైతుల భూములను చేజిక్కించుకునే లక్ష్యంతో నకిలీ దస్తావేజులు సృష్టించడం, ఫోర్జరీ సంతకాలు చేయించడం వంటి తీవ్రమైన అక్రమాలకు జలీల్ అనే వ్యక్తి పాల్పడుతున్నాడని రైతుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం మంగళగిరి నగరంలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా గత కొద్ది కాలంగా భూ వివాదాల పేరిట ఈ వ్యక్తి కార్యకలాపాలు పెరిగిపోవడం రైతుల్లో తీవ్రమైన భయం, ఆందోళనలకు కారణమైంది. సర్వే నెంబర్ 182, బార్ నెంబర్-1లోని 10.25 ఎకరాల వ్యవసాయ భూమిపై తప్పుడు పత్రాలు సృష్టించి రైతుల సంతకాలను ఫోర్జరీ చేసి ఇతరులకు కోట్లాది రూపాయలకు అమ్ముకున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా నకిలీ దస్తావేజులు సిద్ధం చేసి, రైతుల సంతకాలను ఫోర్జరీ చేయడం ద్వారా కోట్ల రూపాయల మోసాలకు పాల్పడ్డాడని వారు ఆరోపిస్తున్నారు. జలీల్, అతని ముఠా కొనసాగిస్తున్న అక్రమాలపై చిన్నకాకాని గ్రామ రైతులు మండిపడ్డారు. రీ-సర్వే పేరుతో నకిలీ పత్రాలు సృష్టించి భూములను కాజేయాలనే కుట్రలు చేస్తున్న జలీల్‌ను, అతని ముఠా అల్లర్లకు అడ్డుకట్ట వేయాలని రైతులు డిమాండ్ చేశారు. సాగుభూముల్లోకి బలవంతంగా చొరబడి పంటలను ధ్వంసం చేయడం, సెటిల్‌మెంట్ పేరుతో బెదిరింపులు చేయడం, నకిలీ డాక్యుమెంట్లతో భూహక్కులను దోచుకునేందుకు కుట్రలు పన్నడం వంటి చర్యలను జలీల్ ముఠా వ్యవస్థీకృతంగా అమలు చేస్తోందని, గ్రామంలో భయభ్రాంతులు సృష్టిస్తూ రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న వీరిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నకాకాని గ్రామానికి చెందిన రైతులు భారీ సంఖ్యలో పాల్గొని 'రైతులకు న్యాయం చేయాలి - జలీల్ దందాలకు అడ్డుకట్ట వేయాలి' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బాధిత రైతులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పొన్నె కంటి నరసింహారావు, పొన్నెకంటి శివన్నారాయణ, పొన్నెకంటి కొండలరావు, పొన్నెకంటి శ్రీనివాసరావు, యార్లగడ్డ అంకినీడు ప్రసాద్, యార్లగడ్డ సాంబశివరావు, పొన్నెకంటి వెంకట్రావు, అన్నవరపు ప్రభాకర్, ఆకురాతి శ్రీనివాసరావు, ముసునూరి సుహాస్, ఉడత శ్రీనివాసరావు, పొదిలి మరియదాసు, నందం చిన్న తదితరులు పాల్గొన్నారు.

కోర్టు 14 రోజుల రిమాండ్ : నకిలీ దస్తావేజులు తయారు చేసి భూముల అమ్మకాల దందా జరుపుతున్న షేక్ జలీల్‌ను మంగళగిరి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జలీల్‌పై ఇప్పటికే మంగళగిరి, గుడివాడ, నల్లపాడు, కాచిగూడ ప్రాంతాల్లో మొత్తం ఏడు కేసులు నమోదైనట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. స్టేషన్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ నేతృత్వంలో పోలీసులు జలీల్‌ను అరెస్టు చేసి న్యాయ స్థానంలో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్‌ను విధించింది. గుంటూరు సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.అసలు పత్రాలను కుంభకోణం చేసి, రైతుల సంతకాల ఫోర్జరీ, నకిలీ పత్రాలతో భూములు అమ్ముతున్నట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసులు వేగంగా చర్యలు తీసుకోవడం గమనార్హం.

12న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-పొన్నూరు : ఈ నెల 12వ తేదీన స్థానిక వెలగా నాగేశ్వరరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగే మెగా జాబ్ మేళాను జయప్రదం చేయాలని కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ వెలగా నాగ కళ్యాణి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్ మేళాలో సుమారు 20కి పైగా కంపెనీలు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాలకు 9908565667, 9666545975 సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల అధ్యాపకులు ఎంఎం ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలి : మంత్రి నారాయణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాజధాని ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని నిర్ణయించడం జరిగిందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఈ మేరకు అన్నిచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. బుధవారం గుంటూరు విచ్చేసిన మంత్రి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పలనాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, శాసనసభ్యులు శ్రావణ్ కుమార్, భాష్యం ప్రవీణ్‌తో గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ అంశాలను చర్చించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో అనేక సంస్థలకు స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు. రైతుల భూమికి విలువ పెరగాలని, అందుకు ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని అన్నారు. రాజధాని ప్రాంతంలో 2500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని, అదేవిధంగా అంతర్జాతీయ స్థాయి క్రీడానగరం అభివృద్ధి కావాలన్నారు. తద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని చెప్పారు. ఈ విషయాలుపై సి.ఆర్.డి.ఏ కమిష నర్, అదనపు కమిషనర్, కలెక్టర్లు, శాసన సభ్యులతో చర్చించామన్నారు. భూ సేకరణలో సమస్యలను ప్రభుత్వం దృష్టికీ తీసుకురావాలని సూచించినట్లు తెలిపారు. శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నవంబర్ 28న రెండవ దశ ల్యాండ్ పూలింగ్ కు క్యాబినెట్ ఆమోదం లభించిందన్నారు. ఏడు గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ చేయుటకు అవసరమగు అన్ని ఏర్పాట్ల కోసం చర్చించడం జరిగిందన్నారు. డిసెంబర్ ఐదో తేదీ నుండి గ్రామస్థాయిలో కార్యాలయాలు పనిచేయడం జరుగుతాయన్నారు.

సీఎం సహాయ నిధి పేదల పాలిట పెన్నిధి : జీవి

– 67 మంది లబ్ధిదారులకు 38.94 లక్షల చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గంలోని పేద, అర్హులైన లబ్ధిదారులకు వైద్యసాయం చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పంపిణీ చేశారు. మొత్తం 67 మంది లబ్ధిదారులకు రూ. 38 లక్షలు 94 వేల విలువైన చెక్కులు అందించబడినట్లు ఆయన తెలిపారు. సీఎం సహాయ నిధి అంటే కేవలం ఒక పథకం కాదు. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రాణ దాయక సాయం. వైద్య ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ఇది అండగా నిలుస్తోందన్నారు."చికిత్స కోసం రూపాయి కూడా లేని పరిస్థితిలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ప్రాణసంకట స్థితి నుండి బయటపడేలా చేస్తోంది. ఈ నిధులు మిమ్మల్ని తిరిగి నిలబెడతాయి. ఇప్పటివరకు 1254 లబ్ధిదారులకి వినుకొండ నియోజకవర్గంలో సీఎం సహాయనిధి అందించారు. జీడీసీసీబి ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు, కూటమి నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, ముత్తినేని ఏడుకొండలు, దాసరి కోటేశ్వరరావు, బొంకూరి రోశయ్య, పెమ్మసాని నాగేశ్వరరావు, జానీ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల శ్రేయస్సే వైసీపీ లక్ష్యం

విశాలాంధ్ర-తాడేపల్లి : వైసీపీ పార్టీకి ప్రజల సంక్షేమమే ముఖ్యమని, ఆనాడు ముఖ్యమంత్రిగా చేసిన వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఉచిత వైద్యం, విద్యను బలోపేతం చేసేందుకు మెడికల్ కాలేజీలు, పాఠశాలలను నిర్మిస్తుంటే వాటిని ఇప్పుడు ఉన్న టీడీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉంటూ తన అనుయాయులకు లాభం చేకూర్చేందుకు పథక రచన చేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం ద్వారా ప్రైవేటీ కరణ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి, నారాయణ వంటి కార్పొరేట్ పాఠశాలలకు ప్రోత్సహిస్తున్నారన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని అంజిరెడ్డి భవన్లో పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియో జకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ పిలుపు మేరకు తాడేపల్లి పట్టణంలో సేకరించిన సంతకాల పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండీ గోరే బాబు, ముదిగొండ ప్రకాష్, ఈదులమూడి డేవిడ్ రాజు, గంగాధరరావు, జీలగ గాలయ్య, వేల్పుల ఎలీషా, స్నేహసంధ్య తదితరులు పాల్గొన్నారు.

రాయల్ ఛాలెంజ్ ప్యాక్డ్ డ్రింకింగ్ వాటర్ కొత్త ప్రచారం

విశాలాంధ్ర-అమరావతి: రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తన కొత్త ప్రచారాన్ని 'మై నహి తో కౌన్ బీ' ప్రారంభించింది. ఇది ఆత్మవిశ్వాసం, ప్రామాణికత యొక్క శక్తివంతమైన అనుభవం. ఈ ప్రచారం ధైర్యం, స్వీయ-నిర్మిత, క్షమించరాని వాస్తవం అర్థాన్ని తిరిగి వ్రాసే కొత్త తరాన్ని సమర్థి స్తుంది. ఇది వారసత్వంగా వచ్చిన నిబంధనల ప్రకారం జీవించడం నుండి ఒకరి స్వీయ నిబంధనలలో విజయాన్ని నిర్వచించడం వరకు, "ప్రజలు ఏమనుకుంటారు" నుండి "నేను ఏమనుకుంటాను" అనే మార్పును ప్రతిబింబిస్తుంది. శ్రుష్టి తవాడే యొక్క అదే పేరుతో ఉత్సాహభరితమైన గీతం ద్వారా ప్రాణం పోసుకున్న ఈ ప్రచారం, క్రికెట్ స్టార్ స్మృతి మంధాన, యూత్ ఐకాన్ రణ్విజయ్ సింఘా, గేమింగ్ దృగ్విషయం నమన్ "మోర్టల్" మాథుర్, శ్రుష్టి వంటి ప్రముఖులను కలిగి ఉంది. క్రీడలు, వినోదం నుండి సంగీతం, గేమింగ్ వరకు-యువ భారతదేశాన్ని నిర్వచించే విభిన్న అభిరుచులను ప్రతిబింబించే ఈ ప్రచారం, పెద్ద కలలు కనే, దాని స్వంత మార్గాన్ని ఏర్పర చుకోవడానికి భయపడని తరం గురించి మాట్లాడుతుంది. స్మృతి మంధాన మాట్లాడుతూ, "నా దృష్టిలో ధైర్యంగా ఉండటం అంటే, బయట అయినా, అది ముఖ్యమైనప్పుడు ముందుకు సాగడమన్నారు.

పీ-4 స్ఫూర్తితో అహల్య హాస్పిటల్ ముందడుగు

సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఉమా శంకర్

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పీ-4 స్ఫూర్తితో ' ప్రజా సేవ-సిబ్బంది అభివృద్ధి- సంస్థ అభివృద్ధి లక్ష్యాలతో అహల్య హాస్పిటల్ ముందడుగు వేస్తుందని సీనియర్ గైనకాలజిస్ట్, ఐవిఎఫ్ స్పెషలిస్ట్, అహల్య హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం డాక్టర్ ఉమాశంకర్ జన్మదిన వేడుకలు తమ కుటుంబ సభ్యులతో పలువురు వైద్యుల నడుమ అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేలాది దంపతులకు సంతాన సాఫల్యాన్ని అందించి అనేక కుటుంబాల జీవితాల్లో ఆనందాన్ని నింపిన మహోన్నతుడు డాక్టర్ ఉమా శంకర్ అని కొనియాడారు. వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు విశిష్టమైనవని ప్రశంసించారు. ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ఖచ్చితమైన చికిత్స అందించడం రోగుల పట్ల చూపే మానవతా దృక్పథం ఆయన ప్రజాదరణను మరింత పెంచాయని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ రోగుల నమ్మకం నా సేవలకు శక్తి అని, హాస్పిటల్ అభివృద్ధి అంటే సిబ్బంది కుటుంబాల అభివృద్ధి కూడా అంతే ముఖ్యమన్నారు. అహల్య హాస్పిటల్ సిబ్బంది పిల్లల విద్యాభివృద్ధికి సహాయం చేయటం.. మరి కొంతమంది పిల్లలను జేఎన్టీయూ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో అహల్య సంస్థ చదివిస్తున్నట్లు తెలిపారు. తొలుత డాక్టర్ ఉమా శంకర్ తల్లిదండ్రులు.. వైద్యులు.. సిబ్బంది నడుమ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో గుంటూరు పట్టణంలోని పలువురు వైద్యులు విచ్చేసి డాక్టర్ ఉమాశంకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

అయ్యప్ప దీక్ష ఆచరించడం పూర్వజన్మ సుకృతం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అత్యంత పవిత్రమైన అయ్యప్ప దీక్షను పాటించడం పూర్వజన్మ సుకృతమని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ పేర్కొన్నారు. స్థానిక గోరంట్ల గ్రామంలోని శ్రీ సీతారామాం జనేయ స్వామి దేవస్థానంలో మాల ధరించిన అయ్యప్పలు,శివ స్వాములు, భవానీలకు 19వ రోజైన బుధవారం గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ వారి కుమారులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సద్ది కార్యక్రమంలో తులసి ధర్మ చరణ్, కంచర్ల ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా తులసి ధర్మ చరణ్, ఆంజనేయులు చేతుల మీదుగా దీక్షా స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కూరాకుల రాజేష్, పోరుమాళ్ళ కిరణ్ నాయుడు, పోరుమాల అశోక్, గోపి, చిల్లర చంటి, కావాటి నరేష్, చిల్లర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజాదర్బార్

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు.

నేడు సీపీఐ పల్నాడు జిల్లా కౌన్సిల్ సమావేశం

హాజరవునున్న రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర - దాచేపల్లి : సీపీఐ పల్నాడు జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం దాచేపల్లిలో జరుగనుంది. స్థానిక నారాయణపురంలోని పార్టీ కల్యాణ మండపంలో నిర్వహించనున్న సభకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, పార్టీ జిల్లా ఇన్‌ఛార్జ్ అక్కినేని వనజ ముఖ్య అతిధులుగా హాజరవు తారు. జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, సహాయ కార్య దర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబుతో పాటు రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు పలువురు హాజరవుతారు. వచ్చే ఏడాది జనవరి 18న ఖమ్మం లో జరిగే పార్టీ శత వార్షికోత్సవం సందర్భంగా అక్కడ జరుగనున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభకు తరలిరావాలని పార్టీ నాయకత్వం పిలుపు నిచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అవలంభి స్తున్న ప్రజలతో పాటు కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలు, రైతు కూలీలు, కార్మికులు, కర్షకులు, మహిళలకు పిలుపునిచ్చారు. కావున పల్నాడు జిల్లా లోని పార్టీ శ్రేణులు, నియోజకవర్గ, మండల కమిటీబాధ్యులు, అన్ని వర్గాల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స చేయిం చుకుని ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్న పేదలకు సీఎం సహాయనిధి బాస టగా నిలుస్తుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణ టీడీపీ కార్యాలయంలో బుధవారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 79 (71 చెక్కులు, 8 ఎల్‌ఓసిలు) మంది బాధితులకు యరపతినేని రూ.60,78,711/- (అరవై లక్షల డెబై ఎనిమిది వేల ఏడు వందల పదకొండు)ల విలువైన చెక్కులను అందించారు. ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా 510 మంది బాధితులకు వైద్య ఖర్చుల సాయంగా సీఎం సహాయ నిధి కింద సుమారు రూ. 5 కోట్లు ఆర్థిక సాయం అందించినట్లు యరపతినేని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వున్నం నాగ మల్లికార్జున రావు, బాబావలి, అమిర్ అలీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి, మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లాభసాటి సాగువైపు రైతాంగం పయనించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రెంటచింతల: లాభసాటి సాగువైపు రైతాంగం పయనించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచించారు. బుధవారం రెంట చింతల మండలం, గోలి గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ముందుగా వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సంద ర్శించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి, అధునాతన సాంకేతికతకు పెద్దపేట వేస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. రైతన్నా మీకోసం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని రైతు స్థితిగతులను వారం రోజులు పాటు క్షుణ్ణంగా అధ్యాయనం చేసి, నివేదికను ప్రభు త్వానికి అందజేశామన్నారు. కార్యక్రమంలో ఏడిఏ జగదీశ్వర్‌రెడ్డి, ఏఓ లక్ష్మారెడ్డి, టీడీపీ నేతలు అబ్బిరెడ్డి,గొంటు సుమంత్‌రెడ్డి, త్రిపురా గోవర్ధన్, కోరే వీరాంజ నేయులు, బత్తి నేటి నాగేశ్వరరావు, థామస్ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను జీవీ శంకుస్థాపన

విశాలాంధ్ర-ఈపూరు: రైతును నిజమైన రాజుగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని గోపువారిపాలెం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం నేరుగా కొను గోలు చేసి, సకాలంలో చెల్లింపులు జరుపుతుందని చెప్పారు. గోపువారి పాలెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకు స్థాపన చేశారు. రూ. 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రూ. 32 లక్షల వ్యయ ంతో నిర్మించనున్న పంచాయతీ భవనం కోసం భూమిపూజ, శంకు స్థాపన చేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికా ర్జునరావు, జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-మాచర్ల : ప్రపంచ వికలాంగుల దినోత్సవంను పురస్కరిం చుకొని మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో పట్టణం లోని సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి ప్రశాంత్ హాజరయ్యారు. జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ వికలాం గులు, మానసిక వికలాంగుల పట్ల సమాజం ఎంతో బాధ్యతాయుతంగా వివరించాలని కోరారు. వికలాంగులను అన్ని విధాలుగా ఆదుకొని సహకరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి వివిధ పథకాల గురించి సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు న్యాయ సేవా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను పారద్రోలాలి

పోస్టర్‌ను విడుదల చేసిన పల్నాడు జిల్లా ఏఎస్పీ సంతోష్, డిఆర్ఓ మురలీ

విశాలాంధ్ర - నరసరావుపేట : యువతను నిర్వీర్యం చేస్తూ నేర సంస్కృతిని ప్రేరేపిస్తున్న గంజాయి మత్తు పదార్థాలను ఈ సమాజం నుంచి పారదో లేటట్లు చేయాలని ఏఎస్పీ సంతోష్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్ ను ఎస్పి సంతోష్ బుధవారం నరసరావుపేటలో పోలీస్ కార్యాలయంలో విడుదల చేశారు. యువతలో చైతన్యం పెంపొందించడానికి ఏఐవైఎఫ్ చేస్తున్న కృషిని అభినందిం చారు. పోస్టర్‌ను విడుదల చేసిన జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళిధర్ మాట్లాడుతూ యువతను నిర్వీర్యం చేస్తున్న మద్యం డ్రగ్స్ మత్తు పదార్థాలు గంజాయి ఇతర సాంఘిక దురాచారా లకు వ్యతిరేకంగా అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ చైతన్య కార్యక్ర మాలను నిర్వహిస్తూనే, యువతకు, విద్యార్థులకు అవసరమైన సమాచారాన్ని యువజన మాసపత్రిక రూపంలో యువతకు చేరువ చేస్తున్న విధానం గొప్పదని అభినందించారు. పల్నాడు ఏఐవైఎఫ్ కార్యదర్శి షేక్ సుభాని మాట్లాడుతూ యువశక్తి నీ సంపూర్ణంగా విని యోగించుకునే విధానాలు పాలకులు రూపొందించుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం వంటి ఉన్నత ఆలోచన విధానాలతో ముందుకు సాగుదామన్నారు. కార్యక్ర మంలో నాయకులు కె మల్లికార్జున్,రాంబాబు నాయక్, రవి, నవీన్ పాల్గొన్నారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-పెదకూర పాడు:మండల కేంద్రమైన అచ్చంపేట బుధవారం సీపీఐ ఆధ్వర్య ంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనం గా నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూర పాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మున గోటి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అచ్చంపేట మండలంలో దివ్యాంగులకు ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికి నివేశన స్థలాలు పింఛన్లు ఏర్పాటు చేయాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభు త్వాలు స్పందించి దివ్యాంగులకు నివేశన స్థలాలు అందించి, గృహాలు ఏర్పాటు చేయా లని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి ఎస్కే మస్తాన్ బుజ్జి, అచ్చంపేట పట్టణ సీపీఐ కార్యదర్శి సంపంగి ఏడుకొండలు, నరసింహారావు, లక్ష్మి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర - దాచేపల్లి : పొందుగల వద్ద కృష్ణానదిలో బుధవారం గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. 45 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసు ఉంటుంది. పంచనామా నిమిత్తం ఆ మృత దేహాన్ని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపారు.

ఆలయ పునరుద్ధణ పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కొండవీడు కొండపై కొలువై ఉన్న శ్రీ బొల్లుమార వెంకటేశ్వర స్వామీ దేవాలయానికి చేరుకోవడానికి ఘాట్ నిర్మాణం చేయాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. ఆ గ్రామానికి చెందిన పలువురు దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతూ బాలాజిని కలిశారు. విషయంపై స్పందించిన బాలాజీ గ్రామస్తులతో కలసి డిప్యూటీ సీఎం అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని జనసేన జనవాణిలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్‌రావుకి అర్జీ అందించారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ యడ్లపాడు మండలం కొండ వీడు కొండలలోని కొండపై వేంచేసి యున్న శ్రీ బొల్లుమార వెంకటేశ్వర స్వామీ వారి ఈ దేవాలయం శ్రీ కృష్ణ దేవరాయలు కాలంలో నిర్మించబడిన అతి ప్రాచీన దేవాలయం అని వివరించారు. ఈ దేవాలయానికి చేరుకోవడానికి సరైన మెట్ల దారి లేదని, అయినా స్వామీ వారిని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు దర్శించు కుంటూ ఉంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రియల్ నెలలో స్వామివారికి గ్రామస్తులందరు కలసి కళ్యాణం జరిపించి అన్న ప్రసాద వితరణ కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని తెలిపారు. స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణమునకు తగు అనుమతులు ఇప్పించి మాట్ రోడ్డు నిర్మాణ పనులు వచ్చే స్వామివారి కళ్యాణం నాటి పూర్తి చేసేలాగా చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు, మండల ప్రదాన కార్యదర్శి పాపన హనుమంత రావు, కొత్తపాలెం గ్రామ ప్రధాన కార్యదర్శి పల్లె ఆదిబాబు, ఐలం హరిబాబు, కాకాని వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదు

విశాలాంధ్ర-రెంటచింతల: అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదని వారిని ఎప్పుడు కూడ చిన్న చూపు చూడరాదని ఎంఈఓ-2 వై. శివ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేడ్కర్ ఎస్సీ కాలనీలోని భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ-2 శివ నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను(సేవలు) వివరించి వాటిని ప్రతి దివ్యాంగుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుట్టుకతోనే అంగవైకల్యం కల్గిన వారి పట్ల ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలన్నారు. దివ్యాంగులు మనోధైర్యంతో జీవించాలని ప్రపంచంలో ఎందరో దివ్యాంగులు సాధించిన విజయాలను గుర్తు చేశారు. అనంతరం ఆటలపోటీలలో పాల్గొని విజేతలైన పిల్లలకు ఆయన బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమం లో ఆంజనేయస్వామి మాన్యం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నాగేశ్వరరావు, ఎంపీపీఎస్ సీహెచ్, హెచ్ నాసరయ్య, హెచ్ఎం ప్రతాప్, ఐఈఆర్పీ రాజు, ప్రత్యేక అవసరాలగల పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మాల మహానాడు కమిటీ సభ్యులు బుధవారం నాడు పట్టణ మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా ముండ్లమూరు బస్టాండ్ సెంటర్‌లో డ్రైనేజీ మరమ్మత్తుల కోసం తవ్వి వదిలివేసిన కాలవలను తక్షణమే పూడ్చివేయాలని నాయకులు కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.డిసెంబర్ 6వ తారీఖున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల పరిసరాలను శుభ్ర పరిచి, అహ్లాదకరంగా ఏర్పాటు చేయాలని మాల మహానాడు నాయకులు కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కొంద్రు విజయ్, వినుకొండ పట్టణ టౌన్ అధ్యక్షుడు రాయని చిన్న, ట్రెజరరీ పి. రమేష్, యేసయ్య పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, బ్రహ్మణపల్లి గ్రామ కాపురస్తులు ఇందూరి కృష్ణ S/o.బ్రహ్మయ్య అను నేను సింగాల చిన్న గురవయ్య, S/o.పెద్దిరాజు గారి వద్ద స్థలమును ది.05-02-2021న కొనుగోలుచేసి ఉన్నాను. సదరు రిజిస్టర్ దాక్యుమెంట్ నెం.1082/2021 దాక్యుమెంట్‌కి సంభంధించినటువంటి లింకు 10-09-2014వ తేదీన దాక్యుమెంట్ 3892/2014 ఉన్నది దీనికి సంబంధించిన లింకు దాక్యుమెంట్ నెం.17-03-2009న 1224/2009 అను దాక్యుమెంట్ పిడుగురాళ్ళ నుండి బ్రాహ్మణపల్లి వచ్చుచుండగా బస్సు లో నా యొక్క లింకు దాక్యుమెంట్ నెం. 1224/2009 ఒరిజినల్ లింకు దాక్యుమెంట్ పోగొట్టుకొని ఉన్నాను.సదరు దాక్యుమెంట్ ఎవరికైనా దొరికి నచో ఈ కింది అడ్రస్‌కి అందచేయగలరు.

నా అడ్రస్ : ఇందూరి కృష్ణ, S/o.బ్రహ్మయ్య, బ్రహ్మణపల్లి గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడు జిల్లా.సెల్ నెం.9652581044

CHANGE OF NAME

I, **MEDIKONDA ANNAMMA D/o MEDIKONDA YESUBU** (Old Name) Age 56, Resident of Flat No. 103, Karthikeya Township, Ravipadu Village, Narasaraopet Mandal, Palnadu Dist., A.P.-522603. After Marriage I have changed my name to **SHAIK MUNTAJ W/o SHAIK ABDUL SALAM** (New Name). Here after my name is knwon as **SHAIK MUNTAJ W/o SHAIK ABDUL SALAM**

ఉద్యోగాల కల్పనే కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మాచర్ల : రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సీడాప్, డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డ్వాక్రా మహిళా సంఘాల వీవోలతో గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువతకు కూటమి ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశాన్ని కల్పిస్తుంద న్నారు. సీడాప్, డిఆర్డీఏ అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్థిరపడాలని కోరారు. మహిళలు, యువత ఆర్థిక స్వావలంభన వైపు అడుగులు వేసినప్పుడే ప్రగతి పథంలో ప్రాంతాలన్నీ పరుగులు పెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఐదు మండలాల డ్వాక్రా వివోలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో స్క్రబ్ టైఫస్ కలకలం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం మండలం ఆర్ ఆర్‌సెంటర్‌కు చెందిన నాగమ్మ (62)స్క్రబ్ టైఫస్ లక్షణాలతో మృతి చెందింది. మండలం లోని కోత్తూరు గ్రామం లో స్క్రబ్ టైఫస్ లక్షణాలతో సాలమ్మ (72) చికిత్స పొందుతోంది. దీనితో పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం రేపింది. సత్తెనపల్లిలో స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఇద్దరు మృతి చెందగా మరొకరు చికిత్స పొందుతున్నారని సత్తెనపల్లి ఏరియా వైద్యశాల డాక్టర్లు తెలిపారు. ముప్పాళ్ళ మండలం రుద్రవరంలో వ్యాధిసోకి ఇంటర్ విద్యార్థిని జ్యోతి (20) మృతి చెందినట్లు వెల్లడించారు. జర్వం, ఒంటినొప్పులతో, జీర్ణకోశ సమస్యతో గుంటూరు ప్రవేటు ఆస్పత్రి లో చికిత్స పొందుతూ యువతి మృతి చెందింది. ఆస్పత్రిలో నిర్వహించిన రక్తపు పరీక్షల్లో వ్యాధి లక్షణాలు వెల్లడైనట్లు వారు వివరించారు.20 రోజుల క్రితం జర్వం ,ఒంటినోప్పలతో ఆస్పత్రిలో ఇద్దరు హాస్పిటల్ లో చేరినట్టు వెల్లడించారు. దీని పట్ల ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు.

లాభసాటి వ్యవసాయంకు పంచ సూత్రాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : రైతులు లాభసాటి వ్యవసాయం చేసేలా పంచ సూత్రాలపై అవగాహన కల్పించి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు రైతన్నా - మీకోసం కార్యక్రమమని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. మండలంలోని జానపాడు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతులతో వ్యవసాయలో మెళుకువలపై అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రచారం చేపట్టారు. సిఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు యరపతినేని రైతులతో మమేకమవుతూ ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. వ్యవసాయంలో ప్రకృతి సహజ సిద్ధ పద్ధతులను వినియోగించి తక్కువ పెట్టుబడితో లాభసాటి వ్యవసా యాన్ని అలవర్చుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరాస్వామి, ఏడిఏ కృష్ణదేవరాయలు, ఏఓ సంధ్యారాణి, నియో జకవర్గ పార్టీ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, ముప్పాళ్ళ సాంబశివ రావు, ఉన్నం సురేష్, తహశీల్దార్ మధుబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర- కారంపూడి : మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తోందని వ్యవసాయ శాఖ అధికారి పోట్ల నరసింహారావు బుధవారం తెలిపారు. 17 శాతం తేమ ఉన్న 75 కేజీల బస్తాను రూ.1,792/-కు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మిన ధాన్యానికి సంబంధించిన డబ్బును నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తున్నామని చెప్పారు. గోనె సంచులు, లేబర్ చార్జీలు, రవాణా ఖర్చులు అన్ని ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. మిరియాల, ఒప్పిచర్ల, చిన కొదమగుండ్ల పెద కోదామ గుండ్ల , కారెంపూడి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులు వెంటనే తమ గ్రామ రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. తేమ శాతం 22 శాతం వరకు ఉన్నా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, అంతకంటే ఎక్కువ ఉంటే ఆరబెట్టుకొని తీసుకురావాలని తెలిపారు. కావున రైతులు తక్కువ ధరలకు మధ్య దళారీలకు అమ్మాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా అధికారులు చింతపల్లి గ్రామంలో పొలాలు, కల్లాల్లోని వరి కుప్పలను పరిశీలించి రైతులకు సూచనలు అందజేశారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర- దుర్గి: రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని మండల వ్యవసాయాధికారి వై అమీర్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతన్నా మీకోసం గ్రామసభలు నిర్వహించారు. దీనిలో భాగంగా ధర్మవరంలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్య మంత్రి సూచనల మేరకు దుర్గి మండలం నందు నవంబర్ 24 నుండి 29 వరకు రైతన్న మీకోసం వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, వ్యవసాయ అనుబంధ రంగాల బృందాలు దాదాపు 8000 ఇళ్లను సందర్శించి రైతులతో సంభాషించామని తెలిపారు. హార్టికల్చర్ పంటలను టిష్యూ కల్చర్ అరటిని వేయాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో దుర్గి మండల వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ దిలీప్, ఎంపీడీఓ సుగుణ, కూటమి నాయకులు దిగుమర్తి సుబ్బారావు, పులిహరి, సచివాలయం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రైతుల అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర- అమరావతి: అమరావతి మండలంలోని దిడుగులో జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లతో కలసి బుధవారం పెద కూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. మునుగోడు సొసైటీ ద్వారా రైతులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్,ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభు త్వం రైతున్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. పంట మార్పిడి వ్యవసాయం పై ప్రతి రైతు అవగాహనతో అధిక దిగుబడి పెంచుకోవాలని సూచించారు. రైతుల అభ్యున్నతి కోసం నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వాల మద్దతు అనే ఐదు అంశాలతో కూటమి ప్రభుత్వం ప్రణాళికను రూపొందించి ందని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని రైతులను కోరారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల బ్రతుకులు మారాలి : కన్నా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర- సత్తెనపల్లి: డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందు తుందని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బృగుబండ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈసందర్బంగా కన్నా మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటి కావాలి అన్నదాతల బతుకులు మారాలి అన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. జగన్ వంచనలతో మోసపోయిన రైతుకు కూటమి ప్రభుత్వంతో నిజ మైన భరోసా కలిగిందన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు వస్తుంద న్నారు పండించిన పంటకు మరింత విలువ జోడించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజు చేసేందుకు, నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ఇస్తున్నదన్నారు. సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తెచ్చామని, 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల తనిఖీలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట:స్కూల్ బస్సులను నిబంధనల మేరకు నిర్వహించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా రవాణాశాఖ అధికారి జి సంజీవ్‌కుమార్ హెచ్చరించారు. స్కూల్, కాలేజీ బస్సుల తనిఖీ లను బుధవారం నిర్వహించారు. స్కూల్ బస్సులకు సంబంధించి అత్యవసర ద్వారం, స్పీడ్ గవర్నర్ పనిచేస్తుందా లేదా, ఫైర్ డిటెక్షన్, అలారం సిస్టమ్ పనిచేస్తుందా లేదా వంటివి పరిశీలించారు. వీటితో పాటు ఫైర్ ఎస్టింగ్విషర్ ఉన్నాయా లేవా, హ్యాండ్ బ్రేక్ పనిచేస్తుందా లేదా, సిగ్నల్ లైట్లు వంటి పరిశీలించారు. మొత్తం 17 బస్సులు తనిఖీ చేసి 8 బస్సులకు నోటీసులు జారీ చేశారు. గత నెల 28 నుంచి ఇప్పటి వరకు 71 బస్సులు తనిఖీ చేసి 30 బస్సులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎన్ గోపాల్, రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ఎదగాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పుట్టుకతో దివ్యాంగులైనప్పటికీ తనకున్న లోపాన్ని అధిగమించి వ్యాపార రంగంలో నాలుగున్నర దశాబ్దాలుగా రానిస్తున్న ఫణిదరపు హనుమంతురావు పలువురు ఆదర్శంగా తీసుకోవాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన సన్మాన కార్యక్రమం ఆయన మాట్లా దారు. వ్యాపార రంగంలో పోటీ ఉన్నప్పటికీ తనకున్న లోపంతో కుంగిపోకుండా ఆత్మ స్థైర్యంతో ఇతరులతో సమానంగా అంచలెంచలుగా ఎదిగారని ఆయన కొనియాడారు. హనుమంతురావును పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కొరబండి రాబర్ట్, షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లేఅవుట్‌లను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర- మాచర్ల : ప్రభుత్వ లేఔట్లలో ఏర్పాటు చేస్తున్న గృహాలను బుధవారం కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు పరిశీలించారు. కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి లబ్ధిదారులు గృహాలను నిర్మించుకోవాల న్నారు. లేఔట్లలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గృహ నిర్మాణాల సమయంలో హౌసింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ లేఔట్స్‌లో ఏమినిటీస్ స్థలాలు, ఆక్రమణలకు తావు లేకుండా చూడాలని హౌసింగ్ ఏఈ సాతులూరి మరియ దాసుకు సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు అలీ, తేజ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా బస్సులు నడపాలి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణం, నియోజకవర్గంలోని అన్ని మండలాలలో తిరిగే విద్యాసంస్థల బస్సులు నిబంధనలకు అనుగుణంగా, మంచి కండిషన్‌లో ఉండాలని, లేనిచో బస్సులు సీజ్ చేయడం జరుగుతుందని నరసరావుపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ శివ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఎన్ఎస్పి గ్రౌండ్ ఆవరణలో విద్యాసంస్థల యాజమాన్యానికి, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యా సంస్థలకు సంబంధించిన 60 బస్సులను ఎన్ఎస్పి గ్రౌండ్ కు రప్పించారు. ఈ సందర్భంగా వెహికల్ ఇన్స్పెక్టర్ శివ నాగేశ్వరరావు, బ్రేక్ ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్, వంశీకృష్ణలు బస్సులన్నింటినీ కండిషన్ ఎలా ఉన్నాయి తనిఖీలు నిర్వహించారు. బస్సులో విధిగా ఎమర్జెన్సీ డోర్స్, ఫైర్ నియంత్రణ బాక్స్ తప్పనిసరిగా ఉండాలని ఆయా బస్సుల యాజమాన్యాన్ని డ్రైవర్లను హెచ్చరించారు. ఈ సందర్భంగా కొన్ని కండిషన్స్ లోపం ఉన్న బస్సులను గుర్తించడం జరిగింది. ఆ లోపాలన్నీ పూర్తి చేసిన తర్వాత బస్సులను తిప్పాలని ఇన్స్పెక్టర్ శివ నాగేశ్వరరావు సూచించారు.

బూత్ వ్యవస్థ పటిష్టతకు కార్యచరణ ప్రణాళిక

విశాలాంధ్ర -బొల్లాపల్లి: మండలంలోని మూగ చింతలపాలెం గ్రామంలోని 57వ పోలింగ్ బూత్‌ను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పరిశీలించారు. తెలుగుదేశం పార్టీకి బలహీన బూత్‌గా ఉన్న ఈ కేంద్రాన్ని మెజారిటీ బూత్‌గా మార్చే దిశగా పార్టీ బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జులు, క్లస్టర్ ఇంచార్జులు, ప్రధాన నాయకులు, కుటుంబ సాధికార సారధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ, బూత్ స్థాయి నుండి నాయకు లను, కార్యకర్తలను మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావడం తెలుగుదేశం పార్టీ ప్రధాన ధ్యేయం. కొన్ని బూత్‌లలో పార్టీ బలహీనతకు కారణాలను తెలుసుకుని, వాటిని సరిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించా మని తెలిపారు. సమావేశంలో బోడపాటి కోటయ్య, బూత్ కన్వీనర్ ఏసోబు, కో కన్వీనర్ బాబు, నారాయణ, కోటేశ్వర రావు, ఏడుకొండలు, నరసింహారావు, నాసరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. నగరంలోని కేబీఎన్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్ ఎస్ విద్యార్థులు వారం రోజులుగా అంబాపురం, పి నైనవరం గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక సేవ శిబిరాలు బుధవారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు. కేబీఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు గత వారం రోజులుగా విస్తృతంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు. విద్య వ్యాప్తికి కేబీఎన్ కళాశాల పాలకవర్గం చేస్తున్న సేవలను కొనియాడారు. గత నెల 25వ తారీకున ప్రారంభమైన ఈ క్యాంప్ లో స్వచ్ఛభారత్, యాంటీ డ్రగ్స్, న్యాయ వ్యవస్థ, ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన, పొల్యూషన్, ప్లాస్టిక్ వాడకం నివారణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు 200 మొక్కల పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ వి నారాయణ రావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ. కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎంకటేశ్వర రావు, పి ఎల్ రమేష్, డాక్టర్ కె రామకృష్ణ, ఎన్ ఎస్ ఎస్ అధికారులు ఎన్ సాంబశివరావు, పి గౌతమీ దేవి, శాంతి బాబు, డి. పవన్, జయవర్ధన్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వరల్డ్ డిజేబుల్ డే సందర్భంగా భవానిపురం 39 వ డివిజన్ ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నందు ప్రత్యేకత అవసరతలు కలిగిన పిల్లలకు ఉచితంగా శ్రీ భవానీ హాస్పిటల్ అండ్ ఆల్మైటీ నర్సింగ్ హోం సంయుక్తంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు నిర్వహించారు. మెడికల్ క్యాంపులో శ్రీ బాలాజీ హాస్పిటల్స్ డాక్టర్ డి .అనూష (ఎంబీబీఎస్) ఆల్మైటీ నర్సింగ్ హోం ప్రతినిధి లత ముఖ్యఅతిథిగా హజరైయ్యారు. శ్రీ బాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పిల్లలకు షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఆల్మైటీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. ముందుగా బాలాజీ హాస్పిటల్ డాక్టర్ డి.అనూష,ఆల్మైటీ నర్సింగ్ ప్రతినిధి లతను భవిత్ సెంటర్ సిబ్బంది శాలువాతో సత్కరించి మెమంటో అందజేశారు. కార్యక్రమం అనంతరం శ్రీ బాలాజీ హాస్పిటల్స్ డాక్టర్ డి.అనూష మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థినీ, విద్యార్థులకు భవిత్ సెంటర్ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు... ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సేవలు అందించాలంటే ఎంతో సహనం ,ప్రేమ,సేవాభావం కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ప్రత్యేక అవసరతల పిల్లలకు తమ హాస్పటల్ ద్వారా ఉచితంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వారికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తదనంతరం ప్రిన్సిపల్ జె సునీత మాట్లాడుతూ భవిత్ సెంటర్ నందు ప్రత్యేక అవసరతలు కలిగిఉన్న పిల్లలకు విద్యాబుద్ధులతోపాటు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. భవిత్ సెంటర్ నందు ప్రత్యేక అవసరమైన పిల్లలకు అవసరమైనటువంటి స్పీచ్ థెరపీ ,ఫిజియోథెరపీ, ఆక్యు పేషన్ థెరపీ సేవలతో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. గత మూడేళ్లుగా భవానిపురంలో 39 డివిజన్ లో భవిత్ సెంటర్ ఏర్పాటుచేసి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అనుభవం కలిగిన అధ్యాపకులతో సేవలు అందిస్తునట్లు ప్రిన్సిపాల్ జె సునీత తెలిపారు. ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులు భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సేవల కొరకు 9985951397 నెంబర్ సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో సెంటర్ సిబ్బంది,ప్రత్యేక అవసరతలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఫుట్ బాల్ పోటీలకు ఎంవిఆర్ విద్యార్థి

విశాలాంధ్ర -కంచికచర్ల : జేఎన్టీయూ కాకినాడ పరిధిలో జరిగిన సెంట్రల్ జోన్ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్, యూనివర్సిటీ టీం సెలక్షన్స్ లో ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యు. ఏడుకొండలు తెలిపారు. ఈనెల 2, 3 తేదీల్లో మైలవరం ఎల్బిఆర్ సిఈ లో జరిగిన ట్రైల్స్ లో తమ కళాశాలకు చెందిన రెండవ సంవత్సరం సిఎస్ సి విద్యార్థి ఎస్. లక్ష్మీ నరసింహస్వామి జేఎన్టీయూకే యూనివర్సిటీ ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక ట్రయల్స్‌లో చోటు సంపాదించడం తమ కాలేజీకి గర్వకారణమని ప్రిన్సిపాల్ తెలిపారు. కాలికట్ యూనివర్సిటీలో జరగనున్న అంతర్జాతీయ ఫుట్ బాల్ పోటీలలో జెఎన్టియుకె జట్టు తరపున ఎంవిఆర్ కాలేజీ విద్యార్థి పాల్గొనడం హర్షణీయమని కాలేజీ చైర్మన్ ముత్తవరపు శ్రీనివాస్ బాబు తెలిపారు. ప్రతిభ కనబరిచిన లక్ష్మీనరసింహస్వామిని కాలేజీ చైర్మన్ ముత్తవరపు శ్రీనివాస్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, క్రీడా విభాగ ఇన్‌చార్జ్ ఐ. గోపాల్ రావు ను అభినందించారు.

రైతు కంట కన్నీరు....... అన్నదాతకు అండ ఎవరు ...?

ప్రభుత్వాలు మారినా... మారని రైతుల బతుకులు

రైతులపై అటు అధికారులు... ఇటు పాలకుల నిర్లక్ష్య ధోరణి

రైతు కంట కన్నీరు తుడిచేదెవరు ... ?

అందరి ఆకలి తీర్చే అన్నదాతను ఆదుకునేది ఎవరు... ?

నేడు దీనస్థితిలో రైతుల బతుకులు...

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : దేశానికి వెన్నెముకగా నిలిచే రైతన్న బతుకులు నేడు దీనస్థితిలో ఉన్నాయి అంటూ రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పనిచేసి ధాన్యం చేతికొచ్చే సమయానికి ప్రకృతి కన్నెర్ర చేసి తుఫానులు లాంటి ప్రకృతి వైపరీత్యాలను సృష్టిస్తూ రైతును నట్టేట ముంచుతున్నాయి. అదిక వర్షాలతో నీట మునిగిన పంటను కాపాడుకునేందుకు నానా కష్టాలు పడుతుంటే... మరో వైపు చేతికి వచ్చిన ధాన్యాన్ని కొనడంలో అధికారులు నిర్లక్ష్యం..... పాలకుల అలసత్వం కారణంగా రైతుల బతుకులు రోడ్డు మీద పడుతున్నాయి. వివరాల్లోకి వెళితే పెడన నియోజకవర్గం గూడూరు మండలం ముక్కొల్లు గ్రామంలో రైతులు వారం రోజులపాటు కల్లాల్లో ఎండబెట్టిన ధాన్యాన్ని కొనడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తు గ్రామంలోని రైతు సేవా కేంద్రం కార్యాలయాన్ని ముట్టడించారు. మూడు గంటలపాటు వ్యవసాయ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తమ ధాన్యం కొనడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ రైతులు నిలదీశారు. కార్యాలయం వద్ద పరిస్థితులు సమస్యాత్మకంగా మారడంతో విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ డి. రాజ్యలక్ష్మి మరియు మండల వ్యవసాయాధికారి జి. శివరామకృష్ణ కార్యాలయం వద్దకు చేరుకోవడంతో రైతులకు మరియు మండలాధికారుల మధ్య మాటల వాగ్వాదం చోటుచేసుకుంది. కొంత సేపటికి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని పై ఉన్నతాధికారులతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులకు ఊరట లభించింది.రైతులు శాంతించారు.

బ్రహ్మయ్య, కృష్ణారావుల అనుబంధం విడదీయలేనిది : ఎమ్మెల్సీ ఆలపాటి

విశాలాంధ్ర-ఘంటసాల: గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎంవీ కృష్ణారావుల అనుబంధం విడదీయలేనిదని ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో సైమన్ గో బ్యాక్ నినాదంతో చట్ట ఉల్లంఘున ఉద్యమంలో ఈ ప్రాంతం నుంచి కీలక పాత్ర పోషించిన నేత బ్రహ్మయ్య అని తెలిపారు. గాంధేయవాదిగా, ఖద్దరు వాదిగా, రైతు పెద్దగా బ్రహ్మయ్య ఖ్యాతి గడించారని తెలిపారు. ఈ ప్రాంత ఘన చరిత్ర నేటి యువత తెలుసుకోవాలన్నారు. జాతి నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మహనీయుల ఆలోచనలు, ఆశయాలను నేటితరం పుణికి పుచ్చుకోవాలన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రెండున్నర ఏళ్ళు జైలులో ఉన్న పోరాట యోధులు బ్రహ్మయ్య అని తెలిపారు. రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదిగిన బ్రహ్మయ్య ఉమ్మడి రాష్ట్ర శాసన మండలి చైర్మనుగా సేవలు చేశారన్నారు. బ్రహ్మయ్య శిష్యునిగా మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర రాజకీయాల్లో ప్రభావవంతమైన పాత్ర పోషించారని తెలిపారు. బ్రహ్మయ్య శిష్యునిగా ఎంవీ కృష్ణారావు విలువలు కలిగిన రాజకీయాలతో గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి మండలి వెంకట కృష్ణారావుకు గొట్టిపాటి బ్రహ్మయ్య రాజకీయ గురువని తెలిపారు. మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, స్వచ్ఛ ఘంటసాల కన్వీనర్ గొర్రెపాటి సురేష్, వేమూరి సాయి వెంకటరమణ, జ్యేష్ఠ రాజశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, బ్రహ్మయ్య మనుమడు గొట్టిపాటి జవహర్ - నీరజ దంపతులు, ముని మనుమడు కొండపల్లి భానుప్రసాద్ - కళ్యాణి దంపతులు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ అంకం మారుతీరావు, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్ష, జనసేన పార్టీ నాయకులు యార్ల శ్రీకాంత్, అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్ (ప్రెస్ పూర్ణ), సుగ్గన పవన్ కుమార్, యడ్లపల్లి బుజ్జి, బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లూరి ఫణి హరిప్రసాద్, టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షులు గుత్తికొండ వంశీకృష్ణ, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్ చంద్ర, డాక్టర్ సాయినాథ్, డాక్టర్ రజాక్, డాక్టర్ వినయ్, డాక్టర్ కృష్ణసాహి, డాక్టర్ కిషోర్, డాక్టర్ షకూర్ వంద మందికి పైగా రోగులకు ఈసీజీ, ఎకో, షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా వైద్యులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు.

నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యుల హర్షం

విశాలాంధ్ర,ఉయ్యూరు : ఏపీఎస్ఆర్టీసీలో అతిపెద్ద అసోసియేషన్గా నిలచిన ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జీఓ 96 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందడంతో పాటు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రాష్ట్రస్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం పొందడం హర్షణీయమని అసోసియేషన్ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. అసోసియేషన్కు జాయింట్ స్టాప్ కౌన్సిల్లో సభ్యత్వం లభించిన సందర్భంగా డిపోకమిటీ సెక్రటరీ పెరవలి మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఉయ్యూరు డిపో ఆవరణలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో సభ్యులు హర్షం ప్రకటించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ అసోసియేషన్కు ఒక్కరోజులో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో స్థానం కల్పించిన గౌరవం ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీ నివాసరావు, అధ్యక్షుడు రమణారెడ్డి కృషితో సభ్యత్వం లభించిందని, వారి నాయకత్వం లో పనిచేయడం గర్వకారణం అన్నారు. సభ్యులకు మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. డిపోకమిటీ నాయకులు శివపార్వతి, శ్రీధర్, పిచ్చయ్య, పాండవులు, ఉమర్, రజనీకాంత్, దాసు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-ఘంటసాల : మండలం శ్రీకాకుళం ఎంపీపీ పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ1 ఎస్.శివశంకరరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా శ్రీకాకుళం అధ్యక్షుడు ముప్పనేని రవిబాబు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. హైస్కూల్ హెచ్.ఎమ్ ఎస్.సురేష్, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎమ్ వై. కృష్ణారావు, తల్లిదండ్రులు, ఐఈఆర్పీ సిబ్బంది పాల్గొని దివ్యాంగ విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీయడానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై వక్తలు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు బహుమతులు అందించారు.

మెగా పేరెంట్స్, టిచర్స్ డే మీటింగుకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 5న రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వెన్నపూడి హైస్కూల్‌ను సర్వం సిద్ధం చేసినట్లు హెచ్ఎం మాధవకుమార్ తెలిపారు. బుధవారం నందివాడ మండలంలోని వెన్నపూడి హైస్కూల్‌లో మెగా పేరెంట్ డేకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వై మాధవకుమార్ తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది ఎంపిటిఎం 3, 0 ఆకారంలో కూర్చొని చక్కని రూపాన్ని ఇవ్వడం జరిగింది.

ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతాంగం

విశాలాంధ్ర-చల్లపల్లి : వాతావరణం బుధవారం కొంత అనుకూలించి తెరపు ఇవ్వటంతో రైతులు ధాన్యపురాశులను ఆరబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. దిత్వా తుఫాన్ వార్తలతో ఎక్కడిక్కడ ధాన్యపు రాశులను, బస్తాలకెత్తిన ధాన్యాన్ని రోడ్లవెంబడి, జాతీయరహదారిపై పరజాలుకప్పి భద్రపరచుకున్న రైతులు బుధవారం తెరపుఇవ్వటంతో పరజాలు తొలగించి ఆరబెట్టారు. వాతావరణం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చినట్లు కనిపించకపోవటంతో పలువురు రైతులు గుట్టలను అలాగే ఆరబెట్టుకున్నారు. పూర్తిగా ఆరబోసుకునేందుకు అవకాశం ఉన్నరైతులు ధాన్యపురాశులను పల్చగా ఆరబెట్టుకోగా, బస్తాలకు ఎత్తిన ధాన్యం విక్రయించేపనిలో రైతులు నిమగ్నమయ్యారు. తేమశాతం ఎక్కువగా ఉన్నవారు ఇప్పుడే ధాన్యం విక్రయించకుండా ఆరబెట్టుకుంటున్నారు. మంగళవారం రాత్రి వర్షం కురవటంతో కోతలు పూర్తయి పనలమీదున్న వారి పూర్తిగా తడిసింది. పనలు పూర్తిగా ఆరిన తర్వాత మళ్లీ పనలు తిరగేయాల్సి ఉంది.

దివ్యాంగులకు ఉన్న విధి విధానాలు అమలు చేయటం లేదు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : భారత ప్రభుత్వం దివ్యాంగుల కోసం విధి విధానాలను తీసుకువస్తున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని అల్ ఇండియా యూకో బ్యాంకు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అక్కిరెడ్డి శ్రీనివాసులు అవేదన వ్యక్తం చేశారు.ప్రపంచం వికలాంగుల దినోత్సవ సందర్భంగా వివిధ బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగులందరిలో దివ్యంగుల గురించి వారి హక్కుల గురించి అవగాహనా కల్పించాలనే ఉద్దేశంతో బుధవారం గాంధీనగన్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజు దివ్యాంగుల హక్కులు,సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడినది అన్నారు.అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులో వైకల్య రకం తో సంబంధం లేకుండా, సమ్మిళితమైన అందుబాటులో ఉన్న పని వాతావరణాన్ని అందించాలన్నారు.బ్యాంకు సిబ్బందికి దివ్యాంగుల మర్యాద,అవగాహనపై క్రమం తప్పకుండా శిక్షణ అందించాలన్నారు.దివ్యాంగ ఉద్యోగులకు సమాన అవకాశాలు ఉండేలా విధివిధానాలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎకో బ్యాంక్ దివ్యాంగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి ఎస్ ఏడుకొండలు,డి శివ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉద్యోగులకు స్పెషల్ లీవులు అమలు చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : జీ.వో 138 ప్రకారం దివ్యాంగుల ఉద్యోగులకు స్పెషల్ లీవులు అమలు చేయాలి - పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంటు దివ్యాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.జయ రామయ్య డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంటు దివ్యాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం వికలాంగుల దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ లో మూడో వార్షికోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 138 ప్రకారం దివ్యంగ ఉద్యోగులకు స్పెషల్ లీవులు కేటాయించాలన్నారు.ఏపీఎస్.ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన తర్వాత దివ్యాంగులకు ప్రమోషన్ లు జీ.వో అమలు పరచడంలో మా అసోసియేషన్ ప్రముఖ పాత్ర పోషించీ కొద్దిమంది సభ్యులకు స్పెషల్ ఎలవేన్స్ ఇప్పించామన్నారు.దివ్యాంగులకు రావలసినటువంటి అన్ని జీ.వోలు,సౌకర్యాలు అమలు పరచాలని కోరారు. డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం సందర్భంగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ,2016 చట్ట ప్రకారం దివ్యాంగులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బొబ్బ హుసేన్ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పోలిశెట్టి దామోదర్ రావు, నేషనల్ మజ్దూర్ యూనియన్ సభ్యులు రాజేష్ కుమార్, ఆర్.పి.డబ్ల్యూ.డి సభ్యులు లక్ష్మీనరసింహ, ఏపీ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సంక్షేమ సంఘం వికలాంగుల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చేనేతల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ లో ఆలిండియా వీవర్స్

పెడరేషన్ రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : ఆలిండియా వీవర్స్ పెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చేనేతల దీర్ఘకాలిక న్యాయ సమ్మతమైన సమస్యల పరిష్కారం కొలకు 18-11-2025 హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నందు మద్యాహ్నం రెండు గంటలకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. బాసబత్తిని రాజేశం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆల్ ఇండియా వీవర్స్ పెడరేషన్ జాతీయ అధ్యక్షులు బందారు ఆనంద్ ప్రసాద్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరామ్, బీసీ రాజ్యాదికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు కర్నాటి ధనుంజయ మొదలైన వారు పాల్గొని చేనేత సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించి ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని, చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోశ రాజేశ్వర్, కన్వీనర్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతికుమార్, కోఆర్డినేటర్ గద్దం వెంకటేశ్వర్లు, కోశాధికారి గవ్వల శంకర్, ఏఐడబ్ల్యూఎఫ్ టీజీఎస్ కోర్ మెంబర్స్ పాసికంటి లక్ష్మీనరసయ్య చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు, కర్నాటి మనోహర్, భోగం లక్ష్మయ్య, వడ్డేపల్లి పరమేష్, చెరకు స్వామి, అడికి మల్లికార్జున, బుగుడే రాజా రవిచంద్రప్రసాద్, తాడిశెట్టి జయచంద్రమోహన్, భారత వాసుదేవ్, వీరబత్తిని అంబదాస్, పొట్టబత్తిని రాజకుమార్, టెస్కో శంకర్, సకినాల మల్లేశం, నామాల శ్రీనివాస్ చేనేత అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

బందరు ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా : ప్రిన్సిపల్ టి. రవికుమార్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని వై జే ఆర్డీ ఎం ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 5వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు కళాశాలలోని ప్రిన్సిపల్ చాంబర్‌లో జాబ్ మేళా వివరాలను వెల్లడించారు. 2024-25 సంవత్సరంలో ఉత్తీర్ణులైన డిగ్రీ విద్యార్థులతో పాటు అంతకుముందు ఉత్తీర్ణులైన డిగ్రీ హెూల్డర్స్ అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొన వచ్చని తెలిపారు. ఉదయం 8 గంటల ఉంచి అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వైజేఆర్‌డిఎంఎస్ ప్రెసిడెంట్ పివి. రావు తదితరులు హాజరవుతారని ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. బి. నాగజ్యోతి, హెచ్ఓడి, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జే. ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

సెంట్రల్ జోన్ ఇంటర్ వర్సిటీకి ఎంపికైన లక్కిరెడ్డి బాలిరెడ్డి కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర- విజయవాడ (స్పోర్ట్స్): ఈనెల రెండవ తేదీన లక్కిరెడ్డి బాల్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జేఎన్టీయూకే ఫుట్బాల్ పురుషుల సెంట్రల్ జోన్ వర్సిటీ పోటీలకు కళాశాల విద్యార్థి ఎస్. లక్ష్మీనరసింహస్వామి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం వి ఆర్ కాలేజీ నుండి 2వ సంవత్సరం సిఎస్సి విద్యార్థి ఎస్. లక్ష్మీ నరసింహ స్వామి జేఎన్టీయూకే యూనివర్సిటీ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక ట్రయల్స్‌కు చోటు సంపాదించడం మా కాలేజీకి గర్వకారణమన్నారు. విద్యార్థి ప్రతిభను గుర్తించి, యూనివర్సిటీ జట్టులో చోటు దక్కించుకోవడంలో చూపిన కృషిని ప్రశంశించారు. కలికట్టు యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ ఫుట్బాల్ పోటీలలో జేఎన్టీయూకే జట్టు తరపున ఎం వి ఆర్ కాలేజ్ విద్యార్థి ప్రాతినిధ్యం వహించడం మరింత సంతోషకరం, గర్వకారణమని కాలేజీ చైర్మన్ ముత్తవరపు శ్రీనివాస్ బాబు పేర్కొన్నారు.విద్యార్థి ప్రతిభకు ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్, ఫ్యాకల్టీ సభ్యులు, వివిధ విభాగాధిపతులు విభాగాధిపతులు శుభాకాంక్షలు తెలిపారు